## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9666033186 9866092624



# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA


EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 255 | volume: 1, Issue:255 | మంగళవారం 14 ఏప్రిల్ 2026 పేజీలు : 8 వెల : 3.00


PUBLISHED: KARIMNAGAR,HYDERABAD CMD&EDITOR:BHUPATHI SANTHOSH


## తమిళనాడులో డీఎంకేపై మోదీ ఘాటు విమర్శలు



**న్యూఢిల్లీ/చెన్నై:** తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే ప్రభుత్వంపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అవినీతిని వ్యవస్థలో భాగంగా మార్చేసిందని ఆరోపిస్తూ, ప్రతి శాఖలో అవకతవకలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తలను ఉద్దేశించి వర్చువల్‌గా ప్రసంగించిన ఆయన, డీఎంకే పాలనపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. మోదీ మాట్లాడుతూ, పలువురు మంత్రులు అవినీతి కేసులు ఎదుర్కొంటున్నారని, అవినీతి, కమీషన్లు, వసూళ్లు డీఎంకే ప్రభుత్వానికి గుర్తింపుగా మారాయని ఆరోపించారు. తమిళనాడు ప్రజలు ఇప్పుడు మార్పు కోరుకుంటున్నారని, ఎన్‌డీఏ కూటమి వైపు ఆశతో చూస్తున్నారని తెలిపారు. డీఎంకే దుష్పరిపాలనకు తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.గతంలో డీఎంకే కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నప్పటికీ తమిళనాడుకు పెద్దగా అభివృద్ధి జరగలేదని మోదీ విమర్శించారు. అయితే ప్రస్తుతం ఎన్‌డీఏ ప్రభుత్వం రైల్వేలు, రహదారులు, విమానాశ్రయాల వంటి రంగాల్లో భారీ ప్రాజెక్టులను తీసుకువచ్చి వేగంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. బీజేపీ కార్యకర్తల కృషితో రాష్ట్రంలో కొత్త రాజకీయ వాతావరణం ఏర్పడిందని తెలిపారు. రైతుల సంక్షేమమే ఎన్‌డీఏ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని ప్రధాని స్పష్టం చేశారు. 'పీఎం కిసాన్ యోజన' వంటి పథకాల ద్వారా వేల కోట్ల రూపాయలు నేరుగా రైతుల ఖాతాల్లోకి బదిలీ చేసినట్లు వెల్లడించారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులకు నిధులు చేరే విధానం అమలు చేస్తున్నామని తెలిపారు.అదేవిధంగా ఫసల్ బీమా యోజన కింద రైతులకు భారీగా బీమా క్లెయిమ్‌లు పరిష్కరించినట్లు చెప్పారు. ఈ సొమ్ము కూడా నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యిందని వివరించారు. రైతులకు ఆర్థిక భద్రత కల్పించడం ద్వారా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు. తమిళనాడులో వైద్య రంగ అభివృద్ధిపై కూడా మోదీ ప్రస్తావిస్తూ, గత దశాబ్దంలో 11 కొత్త వైద్య కళాశాలలు ఏర్పాటు చేశామని తెలిపారు. వైద్య సీట్ల సంఖ్య రెట్టింపు అయ్యిందని గుర్తు చేశారు. మొత్తం మీద రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, ప్రజలు మార్పు దిశగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## ఖానాపూర్ మున్సిపాలిటీలో బీజేపీ విజయం



**ఖానాపూర్:** ఖానాపూర్ మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ సాధించిన విజయాన్ని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు కీలక రాజకీయ మార్పుకు నిదర్శనంగా అభివర్ణించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి దిశగా రాష్ట్రం ముందుకు సాగాలని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు.తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు పట్ల ప్రజల్లో స్పష్టమైన ఆసక్తి కనిపిస్తున్నదని ఆయన అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యాలను గమనించిన ప్రజలు ప్రత్యామ్నాయంగా బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. ఈ విజయం భవిష్యత్తు రాజకీయాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.కాంగ్రెస్ పార్టీపై కూడా ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకురావడంలో విఫలమైందని, షాబానో కేసులో సుప్రీంకోర్టు తీర్పును విస్మరించిందని పేర్కొన్నారు. మహిళా సాధికారత పట్ల కాంగ్రెస్ చిత్తశుద్ధి లేదని ఆయన ఆరోపించారు. తెలంగాణలో భవిష్యత్ బీజేపీదేనని పూర్తి విశ్వాసంతో రామచంద్రరావు తెలిపారు. ప్రజల మద్దతుతో పార్టీ మరింత బలపడుతుందని, రాబోయే ఎన్నికల్లో స్పష్టమైన ఫలితాలు కనిపిస్తాయని అన్నారు. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు వేగంగా మారుతున్నాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఖానాపూర్ మున్సిపాలిటీ నూతన చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన అంకం మౌనికకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యుడు గోడం నగేష్, ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పాయల్ శంకర్, జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి సీఎం హామీ



**హైదరాబాద్, ఏప్రిల్ 13 :** ఆదివాసీ, గిరిజన, ఏజెన్సీ ప్రాంతాల సమగ్రాభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అడ్డంకిగా ఉన్న సమస్యలను ప్రత్యేకంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.మంత్రి దానసరి అనసూయ (సీతక్క) నేతృత్వంలో ఆదివాసీ, గిరిజన ఎమ్మెల్యేల బృందం జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రిని కలిసి ఏజెన్సీ ప్రాంతాల సమస్యలపై వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, గిరిజనుల సంక్షేమం ప్రభుత్వానికి ప్రాధాన్య అంశమని పేర్కొన్నారు.ఏజెన్సీ ప్రాంతాల్లో చెక్‌డ్యాంల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. వీటి ద్వారా తాగునీరు, సాగునీటి అవసరాలు తీరేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఈ సమావేశంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వేద్మా బొజ్జు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, రాజ్యసభ సభ్యుడు వేమ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలి

- ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యం...
- ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలి...
- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా...



**కరీంనగర్ :**సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో 99 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తోన్న అరైవ్ - అలైవ్ రోడ్డు భద్రత వారోత్సవాల వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ప్రతి ఒక్కరు సహకరించాలని పేర్కొన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అతివేగం, మద్యం తాగి వాహనాలు నడప వద్దన్నారు. మొబైల్ ఫోన్ వినియోగం వంటి అలవాట్లు ప్రమాదాలకు ప్రధాన కారణాలని తెలిపారు. హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి అని సూచించారు. టూ వీలర్ వాహనదారులు ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం తాగి వాహనాలు నడపవద్దని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. పాదచారులు కూడా జాగ్రత్తగా రోడ్లు దాటాలని, నిర్దేశిత జీబ్రా క్రాసింగ్‌లను వినియోగించాలని చెప్పారు. ప్రజల సహకారంతోనే ప్రమాదాలను తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా నడుచుకోవాలని సూచించారు. స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ఈనెల 16వ తేదీన సుభాష్ నగర్ లోని వాగేశ్వరి ఇంజనీరింగ్ కాలేజీలో మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో విద్యాసంస్థల బస్సు డ్రైవర్లు ఆటో రిక్షా డ్రైవర్లకు మెడికల్ చెకప్ నిర్వహిస్తారని తెలిపారు. అదేవిధంగా ఇంజనీరింగ్ విద్యార్థులకు డ్రైవర్లకు రోడ్ సేఫ్టీ పై అవగాహన కల్పిస్తారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ పురుషోత్తం, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీకాంత్ చక్రవర్తి ఎంవీఐ రవికుమార్ రక్షణ రోడ్ సేఫ్టీ ఫౌండేషన్ మెంబర్,ఎన్జీవో నీలం సంపత్ పాల్గొన్నారు.

## రైతుల సమస్యలపై హరీష్ రావు ఆగ్రహం

- **కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి....**
- **శనగలు, మక్కలు, జొన్నల కొనుగోళ్లు నిలిచిపోయాయని విమర్శలు....**
- **మద్దతు ధర లేక రైతులు తీవ్ర నష్టాల్లో...**
- **ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్..**

**సంగారెడ్డి:** సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేట కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మాజీ మంత్రి టి హరీష్ రావు రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రైతుల కష్టాలను పట్టించుకోకుండా కొనుగోళు నిలిపివేయడం అన్యాయమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శనగలు, మక్కలు, జొన్నల కొనుగోళ్లు కోటా పేరుతో నిలిపివేశారని హరీష్ రావు ఆరోపించారు. కొనుగోలు కేంద్రాలు లేక రైతులు దళారుల పాలవుతున్నారని తెలిపారు. శనగలపై ఎకరానికి సుమారు రూ. 10 వేల నష్టం వస్తోందని పేర్కొన్నారు.రైతులకు కనీస మద్దతు ధర కూడా లభించడం లేదని ఆయన అన్నారు. మక్కజొన్నకు మద్దతు ధర రూ. 2400 ఉన్నప్పటికీ రైతులు రూ. 1600□1700కే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో ఇంకా పెద్ద మొత్తంలో శనగలు రైతుల వద్దనే ఉన్నాయని, వెంటనే రూ. 5870 మద్దతు ధరతో కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆలస్యం అయితే రైతులు మరింత నష్టపోతారని హెచ్చరించారు. జొన్నల కొనుగోలుపై ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని విమర్శించారు. రైతులు తమ పంటలను పక్క రాష్ట్రాలకు తీసుకెళ్లి తక్కువ ధరకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. వడ్ల కొనుగోళ్లు కూడా నిలిచిపోయాయని అన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన బోనస్ హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోలేదని హరీష్ రావు విమర్శించారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, బోనస్ చెల్లింపులు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు.




## ఓటర్ల తొలగింపులపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ:** ఎన్నికల ప్రక్రియలో ఓటర్ల పేర్లు భారీగా తొలగించినా, ఆ తొలగింపులు ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసినట్లు నిరూపితమైతే తప్ప ఎన్నికను రద్దు చేయలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఎన్నికల వ్యవస్థను ప్రోత్సహించేలా న్యాయపరమైన జోక్యం ఉండాలని కూడా పేర్కొంది.పశ్చిమ బెంగాల్‌లో అమలు చేసిన "సర్" ప్రక్రియపై విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. ఓటరు జాబితాలో కొనసాగడం ప్రతి ఓటరికి హక్కు అని, ఎన్నికలు నిర్వహించాలనే ఒత్తిడితో ప్రక్రియను వక్రీకరించకూడదని స్పష్టం చేసింది. అయితే ఓటర్ల పేర్లు తొలగించారంటూ దాఖలైన పిటిషన్లను నేరుగా విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ కేసులు ఇప్పటికే అప్పిలేట్ ట్రైబ్యునళ్ల ముందు విచారణలో ఉన్నాయని గుర్తు చేసింది. అందువల్ల ఈ దశలో జోక్యం అవసరం లేదని తెలిపింది.ఈ సందర్భంగా ఎన్నికల సంఘం తరపు న్యాయవాది కోర్టుకు వివరాలు అందిస్తూ, కోల్‌కతా హైకోర్టు ఆదేశాల మేరకు 19 ట్రైబ్యునళ్లు ఏర్పాటు చేశామని తెలిపారు. సుమారు 30 నుంచి 34 లక్షల వరకు అప్పీల్స్ విచారణకు ఉన్నాయని వెల్లడించారు. ట్రైబ్యునళ్లపై కాలపరిమితి విధించడం సాధ్యం కాదని స్పష్టం చేస్తూ, ఎన్నికల రద్దుకు కఠిన ప్రమాణాలను మరోసారి స్పష్టం చేసింది.

## లక్నోలో తయారైన బ్రహ్మోస్ క్షిపణుల తొలి విడత సరఫరా




**లక్నో:** దేశీయ రక్షణ తయారీలో కీలక అడుగుగా లక్నోలో తయారైన బ్రహ్మోస్ క్షిపణిల తొలి విడతను భారత సైన్యానికి అందజేశారు. ఈ ఘట్టం దేశం ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి మరింత బలాన్ని చేకూర్చినట్లు రక్షణ వర్గాలు పేర్కొన్నాయి.యూపీ డిఫెన్స్ కారిడార్‌లో భాగమైన లక్నో కేంద్రంలో బ్రహ్మోస్ క్షిపణుల ఉత్పత్తి ప్రారంభమవడం ముఖ్యమైన మైలురాయిగా భావిస్తున్నారు. దేశంలోనే అత్యాధునిక క్షిపణి వ్యవస్థను స్థానికంగా తయారు చేయడం ద్వారా రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధించడంలో కీలక పురోగతి సాధించారు.బ్రహ్మోస్ క్షిపణి ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన సూపర్‌సోనిక్ క్రూయిజ్ మిస్సైళ్లలో ఒకటిగా గుర్తింపు పొందింది. ఇప్పుడు ఈ క్షిపణిని పూర్తిగా దేశీయంగా తయారు చేసి సైన్యానికి అందించడం ద్వారా భారత రక్షణ సామర్థ్యం మరింత బలపడింది. దేశ రక్షణ ఉత్పత్తి రంగం గణనీయంగా అభివృద్ధి చెందుతూ 2024 25 ఆర్థిక సంవత్సరంలో రూ. 1.5 లక్షల కోట్ల మార్కును చేరింది. ఇది దేశీయ తయారీ సామర్థ్యానికి ప్రతీకగా నిలుస్తోంది. స్వదేశీ పరిశ్రమలకు ఇది పెద్ద ఊతమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.బ్రహ్మోస్ క్షిపణుల దేశీయ ఉత్పత్తి, సరఫరాతో భారత్ మరింత శక్తివంతమైన రక్షణ వ్యవస్థగా ఎదుగుతున్నదని అధికారులు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఆధునిక ఆయుధాలను స్వదేశంలోనే తయారు చేయాలనే దిశగా ప్రభుత్వం చర్యలు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.

## తెలంగాణ ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ ఫలితాలు...

**భద్రాద్రి జిల్లా కొత్తగూడెం (మన వార్త ప్రతినిధి ఏప్రిల్ :13)**గురుకులం బాయ్స్ వన్ జూనియర్ కాలేజ్‌లో 82% ఉత్తీర్ణత సాధించడం ఎంతో గర్వకారణం. ఈ విజయం సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందంతో ఉప్పొంగిపోతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఇంత మంచి ఫలితం రావడం నిజంగా ప్రశంసనీయం. విజయానికి ప్రధాన కారణం గురువుల కృషి, ప్రోత్సాహం. వారు విద్యార్థులను నిరంతరం ప్రోత్సహిస్తూ, మార్గనిర్దేశనం చేస్తూ ఈ స్థాయికి తీసుకువచ్చారు. విద్యార్థుల పట్టుదల, కష్టపాటు, గురువుల అంకితభావం all కలిసి అద్భుత ఫలితాన్ని సాధించాయి. ఇలాంటి ఫలితాలు ప్రభుత్వ విద్యాసంస్థలపై విశ్వాసాన్ని మరింత పెంచుతాయి.

## మల్యాలలో భక్తి పారవశ్యం- రామ మందిర నిర్మాణానికి వెల్లువెత్తుతున్న విరాళాలు



**మల్యాల ఏప్రిల్ 13 మన వార్త** మల్యాల మండల కేంద్రంలోని బైపాస్ రోడ్డు వడ్డెర కాలనీ సమీపంలో భారీ ఎత్తున నిర్మించ తలపెట్టిన శ్రీ రామ మందిర నిర్మాణానికి అన్ని కుల సంఘాల నాయకులు యువకులు కలిసి నిర్మాణ కమిటీ వేయడంతో పాటు వెను వెంటేనిధుల సేకరణ కోసం అడుగులు వేశారు , ఈ మేరకు కమిటీ చైర్మెన్ ఎల్లాల జనార్దన్ రెడ్డి తో పాటు కమిటీ సభ్యులు, వివిధ సంఘాల నాయకులు స్థానికులు నిధుల సేకరణ కార్యక్రమానికి అంకురార్పణ చేశారు, శ్రీ రామ మందిరం నిర్మాణానికి భారీ స్పందన లభించింది, బైపాస్ రోడ్డులో నిర్మించనున్న ఈ ప్రాంతానికి "రామగిరి "అనే నామకరణ చేశారు, సుమారు రూ. కోటిన్నర అంచనా వ్యయంతో అద్భుతంగా శ్రీరామ మందిరాన్ని నిర్మించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు, ఇప్పటి వరకు 6 లక్షలు రూపాయలకు పైగా ఆలయ నిర్మాణానికి దాతలు విరాళాలు అందచేసారని అలాగే అందరూ ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి సహకరించి విరాళాలు ఇవ్వగలరు అని ఈ సందర్భంగా వారు కోరారు, విరాళాలు సేకరణ కార్యక్రమం లో అధ్యక్షులు ఎల్లాల జనార్ధన్ రెడ్డి, కార్యదర్శి పోతారాజు శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి కళాకాటి స్వామి, కమిటీ సభ్యులు నేరెళ్ల భూంరెడ్డి, అల్లే రాజేశ్వర్, యాగండ్ల చిరంజీవి ఉప్పుల సంతోష్ పాల్గొన్నారు

## మచ్చ బొల్లారం అభివృద్ధికి డబుల్ బూస్ట్

**-గంగా అవెన్యూలో కంపౌండ్ వాల్,4 కోట్ల డ్రైనేజీ ప్రాజెక్ట్‌కు శ్రీకారం...**



**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఏప్రిల్ 13 మన వార్త :**మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులు వేగం పుంజుకుంటున్నాయి. ఒకవైపు గంగా అవెన్యూ ప్రాంతంలో భూమి రక్షణ కోసం కంపౌండ్ వాల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టగా, మరోవైపు దీర్ఘకాలికంగా సమస్యగా ఉన్న డ్రైనేజీ సమస్య పరిష్కారానికి భారీ ప్రాజెక్ట్‌కు ఆమోదం లభించడం స్థానికులకు ఊరటనిచ్చే పరిణామంగా మారింది. గంగా అవెన్యూలో భూమి పూజ భద్రతకు ప్రాధాన్యం అల్వాల్ జిహెచ్‌ఎంసి సర్కిల్ పరిధిలోని గంగా అవెన్యూ ప్రాంతంలో సుమారు 2300 చదరపు గజాల ఓపెన్ ల్యాండ్‌కు 24 లక్షల వ్యయంతో కంపౌండ్ వాల్ నిర్మాణానికి సోమవారం ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ పనులు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు ప్రేరణతో మంజూరైన నిధులతో చేపట్టడం జరిగింది. కాలంగా రక్షణ లేకుండా ఉన్న ఈ స్థలంలో అనధికార ప్రవేశాలు, చెత్త పారవేత వంటి సమస్యలు పెరిగిన నేపథ్యంలో కంపౌండ్ వాల్ నిర్మాణం అత్యవసరంగా మారింది. స్థానికులు పలుమార్లు చేసిన విజ్ఞప్తుల నేపథ్యంలో ఈ పనులు ప్రారంభం కావడం పట్ల కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధుల భద్రత దృష్ట్యా ఈ నిర్మాణం కీలకమని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గంగా అవెన్యూ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అధ్యక్షుడు జోసెఫ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రెహమాన్‌తో పాటు పలువురు కాలనీ సభ్యులు హాజరయ్యారు. అలాగే సమీప కాలనీల నుంచి కూడా మంచి స్పందన లభించింది. ఎంఈఎస్ కాలనీ, కాశీపురం కాలనీ, ఎంహెచ్ఆర్, శ్రీనివాస కాలనీల ప్రతినిధులు పాల్గొని అభివృద్ధి పనులకు మద్దతు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు అశోక్ రెడ్డి, లడ్డూ రెడ్డి, శ్రీశైలం యాదవ్, కేబుల్ శేఖర్, నవీన్, డి స్వామి, రామ్, సంపత్ యాదవ్, సందీప్ రెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ మాట్లాడుతూ. 4 కోట్ల డ్రైనేజీ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ మచ్చ బొల్లారం ప్రాంతంలో మరొక ముఖ్యమైన అభివృద్ధి డ్రైనేజీ సమస్య పరిష్కారానికి భారీ ప్రాజెక్ట్‌కు ఆమోదం లభించింది. ఎంఈఎస్ కాలనీ నుంచి ఎస్‌ఎల్ఎన్ అర్చనా వెనుక భాగం వరకు 600 మిల్లీమీటర్ల వ్యాసం గల ఆర్‌సీసీ ఎన్‌పీ4 మెయిన్ సివరేజ్ లైన్ నిర్మాణానికి సుమారు 4 కోట్ల వ్యయంతో ప్రణాళిక సిద్ధమైంది. ఈ మేరకు జిహెచ్‌ఎంసి జోనల్ కమిషనర్ కార్యాలయం నుంచి హెచ్‌ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి కి అధికారిక లేఖ పంపినట్లు సమాచారం. డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం వార్డు నంబర్ 133 పరిధిలోని అనేక కాలనీలు దీర్ఘకాలంగా మురుగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నాయి. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. ఈ నేపథ్యంలో కొత్త సివరేజ్ లైన్ నిర్మాణం ద్వారా మురుగునీటిని సరైన మార్గంలో మళ్లించే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉన్న డ్రైనేజీ వ్యవస్థ సామర్థ్యం తక్కువగా ఉండటం వల్ల తరచూ నీరు నిల్వలు, దుర్వాసన సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ ప్రాజెక్ట్ పూర్తి అయితే ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అధికారులు భావిస్తున్నారు. నిధుల కేటాయింపు పనులకు వేగం మొత్తం 4 కోట్ల ప్రాజెక్ట్‌లో ప్రారంభ దశలో 50 శాతం అంటే 2 కోట్లు డిపాజిట్ చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు హెచ్‌ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి కి బ్యాంక్ వివరాలు అందించాలని జిహెచ్‌ఎంసి అధికారులు కోరారు. నిధులు జమ అయిన వెంటనే పనులు ప్రారంభమయ్యే అవకాశముంది. ఈ రెండు అభివృద్ధి కార్యక్రమాలు మచ్చ బొల్లారం ప్రాంతంలో మౌలిక వసతుల మెరుగుదలకు దోహదం చేయనున్నాయి. ఒకవైపు భూమి రక్షణ, భద్రత పెంపు జరుగుతుండగా, మరోవైపు డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరకనుంది. మాజీ కార్పొరేటర్ మరియు డివిజన్ 190 & 191 ఇంచార్జ్ రాజ్ జేతేందర్ నాథ్ మాట్లాడుతూ, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులను వేగంగా అమలు చేస్తున్నామని తెలిపారు. స్థానికులు కూడా ఈ పనులు త్వరగా పూర్తై ప్రజలకు ఉపయోగపడాలని కోరుకుంటున్నారు. అభివృద్ధి ఇలాగే కొనసాగితే ప్రాంతం మరింత అభివృద్ధి దిశగా సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## కిస్టమ్మ ఎన్‌క్లేవ్‌లో పౌర సమస్యలపై అధికారుల దృష్టి

**-మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పర్యటన...**

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఏప్రిల్ 13 మన వార్త :** అల్వాల్ డివిజన్ లో కాలనీల్లో నెలకొన్న పౌర సమస్యలను



తెలుసుకునేందుకు స్థానిక నాయకులు, అధికారులు రంగంలోకి దిగుతున్న నేపథ్యంలో కిస్టమ్మ ఎన్‌క్లేవ్‌లో మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి తో పాటు టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి,యాదగిరి, సాజిద్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు. స్థానికులతో జరిగిన ముఖాముఖి సమావేశంలో పలు సమస్యలు వెలుగులోకి వచ్చాయి. ముఖ్యంగా పార్క్ అభివృద్ధి పనులు నిలిచిపోయిన విషయాన్ని,చెట్ల కొమ్మలు విస్తరించి ప్రమాదకరంగా మారిన పరిస్థితిని, అలాగే విద్యుత్ లోపాల కారణంగా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు అత్యవసరమని నివాసితులు వివరించారు. కాలనీలో మౌలిక వసతుల లోపం రోజువారీ జీవితంపై ప్రభావం చూపుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను స్థలంలోనే పరిశీలించిన శాంతి శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖలతో చర్చించి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి అంశాన్ని ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కార దిశగా కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. పర్యటన అనంతరం స్థానికుల్లో కొంత మేర నమ్మకం పెరిగింది. అయితే, హామీలు అమలులోకి రావడమే ముఖ్యమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. సమస్యల పరిష్కారం కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని స్థానికులు సూచిస్తున్నారు.

## ఇంటర్ ఫైనల్ ఫలితాల్లో ఎల్లారెడ్డిపేట గ్రామ విద్యార్థుల ప్రభంజనం

**-అత్యధిక మార్కులు సాధించిన రైతు కూతురు...**

**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 13 : (మన వార్తా ప్రతినిధి)**ఆదివారం వెలువడిన ఇంటర్ ఫైనల్ ఫలితాల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన రైతులు నేవూరి బామ్మ గారి రాజిరెడ్డి లతల కూతురు లక్షణ కరీంనగర్ లోని అల్ఫోర్స్ కళాశాలలో ఇంటర్ ఎంపీసీ చదివి 985 /1000 అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలువగా ఎల్లారెడ్డిపేట మండల తెలుగు ప్రభ దినపత్రిక రిపోర్టర్ మాజీ ఎంపిటిసి ఒగ్గు బాలరాజు యాదవ్ ఉపసర్పంచ్ రజిత ల కూతురు ఒగ్గు శ్రీనిధి యాదవ్ కరీంనగర్ లోని శ్రీ వెంకటేశ్వర జూనియర్ కాలేజీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగంలో 984/1000 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచింది , ఎల్లారెడ్డిపేట మండల దిశ తెలుగు దినపత్రిక విలేఖరి పెంటం శ్రీనివాస్ రజిత కుమారుడు పెంటం నిహార్ హైదరాబాదులోని కేశవ స్మారక మెమోరియల్ జూనియర్ కాలేజీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసుకొని 927/1000 మార్కులు సాదించాడు అదేవిధంగా హెచ్ 5 ఛానల్ న్యూస్ రిపోర్టర్ యమగొండ పద్మా రెడ్డి చంధన కూతురు యమగొండ సంజన ఎస్సార్ కళాశాల మల్లంపేట ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో 898/1000 మార్కులు సాధించింది. ఇంటర్ ఫ ఫైనల్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పిల్లలను వారి తల్లిదండ్రులను ఏఎంసి చైర్మన్ షేక్ సభేరా బేగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బిజెపి పార్టీ మండల అధ్యక్షులు రేపాక రామచంద్రారెడ్డి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య , బిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు వరస కృష్ణ హారి , ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి సర్పంచ్ ఎలగందుల నరసింహులు ఉప సర్పంచ్ బందారపు బాల్రెడ్డి సింగిల్ విండో మాజీ అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ బండారి బాల్ రెడ్డి, లు అభినందించారు,

## ఎల్లారెడ్డిపేట సబ్‌స్టేషన్లను తనిఖీ చేసిన టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి



**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 13 :(మన వార్తా ప్రతినిధి)**వ్యవసాయ కనెక్షన్ల మంజూరు వేగవంతం తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీజీఎన్పీడీసీఎల్) చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలోని 132/33 కెవి , 33/11 కెవి సబ్‌స్టేషన్లను సోమవారం స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముందుగా ట్రాన్స్కో అధికారులతో మాట్లాడుతూ పవర్ ఫ్యాక్టర్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు . పవర్ ఫ్యాక్టర్ .9 వస్తుందని చెప్పగా , ఇంకా పవర్ ఫ్యాక్టర్ మెరుగుపరచుకోవాలని సూచించారు . ఓవర్ లోడ్ ఉన్న ఫీడర్ ఉన్న వాటిని బదలాయింపు చర్యలు చేపట్టాలని , అలాగే కెపాసిటర్ బ్యాంకు లు పెట్టాలని అన్నారు . రైతులకు విద్యుత్ అంతరాయాలు కలగకుండా నిరంతరాయంగా సరఫరా అందించాలని ఆదేశించారు . అంతేకాక సబ్‌స్టేషన్ల యార్డ్ పరిసరాలను అన్నివేళలా శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు . విద్యుత్ మౌలిక సదుపాయాల పై సీఎండీ చర్చిస్తూ , వినియోగదారులకు , రైతులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించాలన్న సంకల్పంతో ముందుకు వెళ్లాలని చెప్పారు . ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ సెస్ బాధ్యతలు స్వీకరించే సమయానికి (ఏప్రిల్ 1) పెండింగ్‌లో ఉన్న 2491 వ్యవసాయ విద్యుత్ దరఖాస్తులను గుర్తించి , వీటిని వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని , ఇప్పటి వరకు 431 కనెక్షన్లు ఇచ్చామని, మిగిలిన వాటిని నెలవారీ ప్రాతిపదికన పూర్తి చేయాలని క్షేత్రస్థాయి అధికారులకు (AEs/ADEs) లక్ష్యాలను నిర్దేశించామన్నారు . కొత్త కనెక్షన్ల కోసం వినియోగదారులు మీ-సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు . సిరిసిల్ల పట్టణంలోని పవర్ లూమ్ యూనిట్లపై బిల్లింగ్ భారాన్ని తగ్గించేందుకు, వాటి టారిఫ్ కేటగిరీని 'కేటగిరీ-III' నుండి 'కేటగిరీ`IV'కి మారుస్తూ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు . నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం ఎన్పీడీసీఎల్ ఇప్పటికే దాదాపు ₹2.0 నుండి ₹2.5 కోట్ల వ్యయంతో సుమారు 80 సంఖ్యలో 33/11 kV సబ్‌స్టేషన్లను నిర్మించామని వెల్లడించారు . అనవసరమైన ట్రిప్పింగ్‌లను తగ్గించేందుకు ప్రతి సబ్‌స్టేషన్‌లో అత్యాధునిక ట్రాన్స్‌ఫార్మర్లు , బ్రేకర్లను ఏర్పాటు చేశామని తెలిపారు . . భవిష్యత్తు అవసరాల కోసం ₹45 కోట్ల అంచనా వ్యయంతో మరో 15 కొత్త సబ్‌స్టేషన్లను మంజూరు చేశామని చెప్పారు . . వీటిలో కొన్నింటికి ఇప్పటికే ప్రజాప్రతినిధుల సమక్షంలో భూమి పూజ పూర్తయిందని , ఈ పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామని అన్నారు .గతంలో సెస్ హయాంలో ఒకే బ్రేకర్ ద్వారా 2-3 ఫీడర్లను అనుసంధానించడం వల్ల తరచుగా అంతరాయాలు కలిగేవి. దీనిని పరిష్కరించేందుకు ₹1.5 కోట్ల వ్యయంతో అదనంగా 20 బ్రేకర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని , ఈ పనులు 15-20 రోజుల్లో పూర్తవుతాయని వివరించారు . విద్యుత్ నిరంతరాయంగా అందేలా సుమారు ₹30 కోట్ల వ్యయంతో 33 ఎ్ఎ ఇంటర్ లింకింగ్ లైన్లను వేశామని చెప్పారు . దీనివల్ల ఒక ఫీడర్‌లో సమస్య వచ్చినా, మరో మార్గం ద్వారా విద్యుత్ సరఫరా చేసే వీలుంటుంది అన్నారు . ఇతర 17 జిల్లాల మాదిరిగానే సిరిసిల్లలో కూడా ఖూాజ విధానాన్ని అమలు చేస్తున్నామని , . దీనివల్ల సర్వీస్ కనెక్షన్ ఛార్జీలు సరళతరం చేయబడ్డాయి . గతంలో వినియోగదారులు చెల్లించే ₹20,000 నుండి ₹60,000 వరకు ఉన్న ా=జ ఛార్జీలను రద్దు చేశామని చెప్పారు . వినియోగదారులు చెల్లించాల్సిన రుసుము: వ్యవసాయ కనెక్షన్ల కోసం కేవలం కిలోవాట్‌కు ₹1,000 మాత్రమే అన్నారు . నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే "గృహ జ్యోతి" పథకాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని , అర్హులైన వారు సంబంధిత పత్రాలతో స్థానిక ఏఈ (AE) కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. 'పొలం బాట/ప్రజా బాట' కార్యక్రమంలో భాగంగా వదులుగా ఉన్న విద్యుత్ తీగలను సరిచేయడం, మధ్యలో స్తంభాలను ఏర్పాటు చేయడం వంటి పనులను వేగవంతం చేశామని , అత్యవసర పరిస్థితుల కోసం 1000కి పైగా విద్యుత్ స్తంభాలను సిరిసిల్లలో సిద్ధంగా ఉంచామని , కరీంనగర్ స్టోర్స్ నుండి ₹3 కోట్ల విలువైన మెటీరియల్ ఇప్పటికే సిరిసిల్లకు తరలించామన్నారు . అంచనాలు మరియు పనుల అమలులో పారదర్శకత కోసం 'హ్యూ' ఆధారిత సాఫ్ట్‌వేర్ విధానాన్ని ప్రవేశపెట్టి, ఇంజనీర్లకు శిక్షణ ఇచ్చామని , ఉన్నతాధికారులు నిరంతరం సిరిసిల్లలో పర్యటిస్తూ పనులను పర్యవేక్షిస్తారన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వినియోగదారులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్‌ను అందించేందుకు ఎన్పీడీసీఎల్ కట్టుబడి ఉందని , ఈ క్రమంలో వినియోగదారులు నెలవారీ విద్యుత్ బిల్లులను క్రమం తప్పకుండా చెల్లించాలని , గృహ జ్యోతి వంటి ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు .సీఎండీ వెంట రాజన్న సిరిసిల్ల సూపెరింటెండింగ్ ఇంజనీర్ బేతి బిక్షపతి, డివిజనల్ ఇంజనీర్ ఎన్ అంజయ్య తో పాటు ఏడీఈ శ్రీనివాస్, రాజలింగం , ఏ ఈ పృథ్వీదర్ , ఏ ఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు .

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకునే బాధ్యత ప్రజలదే

**-మున్సిపల్ కార్మికులు డ్రైనేజీల్లో,రోడ్డుపై ఉన్న చెత్తా చెదారాన్ని వెంటనే తొలిగించాలి...**

**మధిర, ఏప్రిల్ 13( మన వార్త)**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని,వీధుల్లో చెత్త వేయకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత ప్రజలకు సూచించారు. సోమవారం



మధిర పట్టణంలోని 12 వార్డు పరిధిలో డ్రైనేజీ వ్యవస్థను చైర్మన్ సుజాత, ఆ వార్డు కౌన్సిలర్ మోదుగు నాగలక్ష్మి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డ్రైనేజీల్లో పేరుకుపోయిన,రోడ్డుపై ఉన్న చెత్తాచెదారాన్ని తొలిగించాలని అధికారులను ఆదేశించారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అందరు సహకరించాలన్నారు. చెత్తను రోడ్లు,డ్రైనేజిల్లో పడేయకుండా మున్సిపల్ వాహనాల్లో వేయాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతోనే అరోగ్యంగా ఉంటారన్నారు. అనంతరం మున్సిపల్ కార్మికులతో మాట్లాడి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ శివ కృష్ణ,మేస్త్రి నరేష్,స్థానిక నేతలు మోదుగు బాబు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ లో తిమ్మాపూర్ ఘన విజయం




**-KCR కప్ -2026...**

**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 13 : (మన వార్తా ప్రతినిధి)**ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని క్రీడా మైదానంలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా జరుగుతున్న KCR కప్ -2026 క్రికెట్ టోర్నమెంట్ లో తిమ్మాపూర్ ఘన విజయం సాధించింది మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ మెడల్ భాను కు జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి మాజీ జడ్పిటిసి చీటీ లక్ష్మణరావు, తిమ్మాపూర్ సర్పంచ్ అందె సుభాష్, రాజన్నపేట మాజీ ఎంపిటిసి నెమలికొండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, పరశురాములు, మధు, ప్రమోద్, రాము, ఇట్టి కెసిఆర్ కప్ 2026 క్రికెట్ టోర్నమెంట్లో తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రత మనందరి బాధ్యత...

**–మధిరలో ఘనంగా 'ARRIVE ` ALIVE' రోడ్డు భద్రత ర్యాలీ"...**



**మధిర ఏప్రిల్13( మన వార్త)**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మధిర డిపో మేనేజర్ ఆర్ రామయ్య ఆధ్వర్యంలో వేర్ ఆర్ యు – అలీవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీకి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పట్టణ సిఐ రమేష్ , రూరల్ సిఐ మధు , టౌన్ ఎస్సై నవిత ర్యాలీని ప్రారంభిస్తూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, నిర్లక్ష్యం ప్రాణనష్టాలకు దారితీస్తుందని హెచ్చరించారు. మధిర డిపో నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ మధిర పట్టణంలోని వైయస్సార్ సెంటర్ వరకు భారీ స్థాయిలో నిర్వహించబడింది. ర్యాలీ సందర్భంగా ప్రజలకు రోడ్డు నియమాలను ఖచ్చితంగా పాటించడం, అతివేగం నివారించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, తప్పనిసరిగా హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వినియోగించాలనే అంశాలపై గట్టిగా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీజీ ఎస్ ఆర్ టి సి అధికారులు, సిబ్బంది , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాచర్ల గొల్లపల్లి గ్రామపంచాయతీ

**ఆవరణలో సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో రోడ్డు సేఫ్టీ అవగాహన సదస్సు**

**–రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన సీఐ వెంకటేష్...**

**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 13 :(మన వార్తా ప్రతినిధి)** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామపంచాయతీ



కార్యాలయంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా రోడ్డు సేఫ్టీ మరియు ప్రమాదాల నివారణ కార్యక్రమము సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఇట్టి కార్యక్రమం నిర్వహించడం జరిగినది కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సిఐ, ఓదెల, వెంకటేష్, మాట్లాడుతూ రోడ్డు పై ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, మరియు త్రిబుల్ రైడ్ చేయకుండా, సరి అయిన ధృవీకరణ పత్రాలు ఉంచుకొని వాహనాలను నడపాలని అదేవిధంగా మైన పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని, మైనార్లకు వాహనాలు ఇచ్చినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇట్టి అవగాహన సదస్సులో సీఐ,ఓ,వెంకటేష్,పాల్గొని గ్రామపంచాయతీ ఆవరణలోని కమిటీ సభ్యులకు మరియు ప్రజలకు సూచనలు ఇచ్చారు,

## ఇంటర్ ఫలితాల్లో మోడల్ కళాశాల విద్యార్థుల ప్రతిభ







**పెబ్బేరు.ఏప్రిల్13 (మన వార్త ప్రతినిధి)**ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో పెబ్బేరు మండలంలోని ప్రభుత్వ మోడల్ కళాశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపారు. అనూష ద్వితీయ సంవత్సరం 974, సాయి కీర్తన 971, మొదటి సంవత్సరం వేముల మనోజ్ఞ ఎంపీసీ 459, బత్తుల రిషిత 454, ద్వితీయ సంవత్సరం రేవతి 909, మొదటి సంవత్సరం గాయత్రి 454 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. ద్వితీయ సంవత్సరం ఎంఈసి బి గాయత్రి 954 మొదటి సంవత్సరం టీ పూర్ణచంద్ 435 మార్కులు సాధించి టాపాలుగా నిలిచారని మాడల్ కళాశాల ప్రిన్సిపాల్ తూర్పింటి నరేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు డిఫెన్స్‌తో పాటు, అనేక రంగాల్లో ఉన్నత ఉద్యోగాలు సాధించేలా కృషి చేస్తామని తెలిపారు.విద్యార్థులను కళాశాల అధ్యాపక బృందం అభినందించారు.

## తంగళ్ళపల్లి టీజీఎంఆర్ఎస్ మైనార్టీ విద్యార్థుల అద్భుత ప్రతిభ

**–ఫాతిమా ఫార్ములా స్టూడెంట్స్‌కు.రికార్డు రిజల్ట్స్....**

**–ఆమె ప్లాన్‌డ స్టూడెంట్స్ పెర్ఫార్మెన్స్ సూపర్ హిట్ కాంబో..**

**–ఎంపీసీ లో శిరీష టాప్‌డ బైపీసీ లో సాక్షి సత్తా...**

**తంగళ్ళపల్లి మండలం ఏప్రిల్ 13 (మన వార్త )**రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలంలో TGMRS మైనార్టీ పాఠశాల విద్యార్థులు ఈ సంవత్సరం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన ఈ విద్యార్థులు కార్పొరేట్ కాలేజీలకు ఏమాత్రం తగ్గకుండా అత్యుత్తమ ఫలితాలు సాధించడం విశేషం.ప్రథమ సంవత్సరం MPC మరియు BiPC విభాగాల్లో విద్యార్థులు అధిక మార్కులు సాధించి పాఠశాల ఉత్తీర్ణత శాతాన్ని గణనీయంగా పెంచారు. విద్యార్థుల పట్టుదల, నిబద్ధత ఈ ఫలితాల్లో స్పష్టంగా ప్రతిఫలించింది.ప్రథమ సంవత్సరం MPC విభాగంలో బి–శిరీష 470 మార్కులకు గాను 439 మార్కులు BiPC విభాగంలో బి. సాక్షి 440 మార్కులకు గాను 429 సాధించి టాపర్‌గా నిలిచి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. అలాగే ద్వితీయా సంవత్సరం BiPC విభాగంలో ఎం.నందిని 1000 మార్కులకు గాను 977 మార్కులు వీూజ విభాగంలో బుశ్ర కౌసర్ 1000 మార్కులకు గాను 985 మార్కులు సాధించి తమ ప్రతిభను చాటిచెప్పారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఉరుస ఫాతిమా విద్యార్థులను అభినందిస్తూ, ఇది ప్రారంభమేనని, భవిష్యత్తులో ఇంకా ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం కలిసి ఈ విజయానికి దోహదపడ్డాయని పేర్కొన్నారు.తంగళ్ళపల్లి TGMRS పాఠశాల మరోసారి తన విద్యా ప్రమాణాలను నిలబెట్టి జిల్లా స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందింది.

## వార్డు సభ్యులకు చట్టాలపై అవగాహన కల్పించిన అధికారులు...



**చిన్న శంకరంపేట ఏప్రిల్ 13( మన వార్త ప్రతినిధి )**చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు ఐదు రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీవో దామోదర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ప్రత్యేక అధికారి వెంకటయ్య హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు, శిక్షణ పొందిన అధికారులు కుమార్, అశోక్, శ్రీకాంత్, నర్సింహారెడ్డి, లు వార్డు సభ్యులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు, వార్డు సభ్యులకు వారి పరిధిలో ఉన్నటువంటి చట్టంపై అర్థమయ్యే విధంగా శిక్షణ అందించారు, మండలంలోని 15 గ్రామ పంచాయతీలకు సంబంధించి 130 మంది వార్డు సభ్యులు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి వెంకటయ్య ఎంపీడీవో దామోదర్ లు మాట్లాడుతూ వార్డులలో ఉన్న సమస్యలన్నీ ముందుగా వార్డు సభ్యులకు తెలుస్తుందని సమస్యల పరిష్కారం కోసం సర్పంచ్ తో మాట్లాడి వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు వార్డు సభ్యులు కృషి చేయాలని తెలిపారు. తాగునీటి సమస్య మురుగు కలల నిర్వహణ రోడ్ల పరిశుభ్రత వంటి అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకొని మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకటయ్య, ఎంపీడీవో దామోదర్, తోపాటు వివిధ గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన తహశీల్దార్ మాలతి...



**చిన్న శంకరంపేట ఏప్రిల్ 13 ( మన వార్త ప్రతినిధి )**దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించుకోవాలని తూకం చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాలు డబ్బులు జమ చేయడం జరుగుతుందని చిన్న శంకరంపేట తహశీల్దార్ మాలతి అన్నారు. చిన్న శంకరంపేట మండలం జంగా రాయి సొసైటీ ఆధ్వర్యంలో గవ్వలపల్లి జంగారాయి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ మాలతి మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణులు ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఉద్దేశంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని విగ్రహించాలని వారు అన్నారు ప్రభుత్వం మంచి గిట్టుబాటు ధర కల్పిస్తుందని ఏ గ్రేడ్ రకానికి 2389, బి గ్రేడ్ రకానికి 2369 రూపాయలు వెంటాళ్లకు చెల్లించడం జరుగుతుందని నాణ్యత పరిమాణాలకు లోబడి ధాన్యాన్ని తీసుకురావాలని కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి అలజడులు లేకుండా కొనుగోలు నిర్వహించాలని Ringtone మండలంలోని అన్ని కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని అందుబాటులో ఉంచాలని, అదేవిధంగా మంచిని సౌకర్యం కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మాలతి, మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్, సర్పంచులు గోపాల్ రెడ్డి, సిద్ధిరాములు, సొసైటీ సీఈవో బాలకృష్ణయ్య, మాజీ సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, యాదవరావు,

## చిన్న శంకరంపేట గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన గ్రామసభ...

**అరైవ్ అలైవ్ లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన ఎస్ఐ నారాయణ గౌడ్**

**చిన్న శంకరంపేట ఏప్రిల్ 13 ( మన వార్త ప్రతినిధి)**మద్యం సేవించి వాహనాలు నడపకూడదని మైనర్ పిల్లలకు



వాహనాలు ఇవ్వకూడదని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరి హెల్మెట్ ధరించాలని చిన్న శంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్ తెలిపారు, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా చిన్న శంకరం పేట మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభను ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఎస్సై నారాయణ గౌడ్ మాట్లాడుతూ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా గ్రామసభలు ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ వాహనాలు నడపాలని ఆయన తెలిపారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సీటు బెల్టు ధరించాలని మద్యం సేవించి వాహనాలు నడపరాలని మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు, హత్యల కంటే ఎక్కువ రోడ్డు ప్రమాదాలలోనే మరణిస్తున్నారని మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదం జరుగుతుందని వ్యతిరేక మార్గంలో వాహనాలు నడపకూడదని తెలిపారు, రోడ్డు ప్రమాదంలో ఇంటి పెద్ద మరణిస్తే ఆ కుటుంబం మొత్తం వీధిన పడ్డట్టవుతుందని వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తగా నడపాలని అన్నారు, ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్ ఉపసర్పంచ్ భానుప్రసాద్, తోపాటు పాలకవర్గ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎమ్ లు, ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపాడుకోండి



**–గాగిల్లాపూర్‌లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం...**

**బెజ్జంకి,ఏప్రిల్ 13 (మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో రోడ్డు భద్రతపై "అరైవ్ అలైవ్" అవగాహన కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ జానకి రాజు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించడంలో హెల్మెట్ ధరించడం అత్యంత అవసరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ తమ ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 18 వరకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఈ సందర్భంగా సమీక్ష సమావేశం కూడా నిర్వహించారు.కార్యక్రమంలో గ్రామస్థులు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పాము రాజేంద్రప్రసాద్, వార్డు సభ్యులు బండిపెల్లి రమేష్, కల్లేపల్లి లక్ష్మి, మాజీ సర్పంచ్ పులి శ్రీనివాస్, ఏఎన్ఎం రాధ తదితరులు పాల్గొన్నారు.

## నో -హెల్మెట్ నో ఎంట్రీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన నందగోకుల్ గ్రామస్తులు...

**–గ్రామస్తుల ఆలోచన అభినందనీయం..**


**–జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ...**

**నిజాంపేట ఏప్రిల్ 13( మన వార్త ప్రతినిధి)**ప్రజా పాలనాబి ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా మెదక్



జిల్లాలో ఉన్న 492 గ్రామపంచాయతీలలో గ్రామ సభల ద్వారా అరైవ్‌బి అలైవ్ కార్యక్రమన్ని ఘనంగా నిర్వహించారు. నిజం పేట మండలం నందగోకుల్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పాలవర్గం ఏకగ్రీవ తీర్మానం మేరకు వినూత్నంగా నో ఎంట్రీ బినో హెల్మెంట్ నందగోకుల్ అనే కార్యక్రమనికి శ్రీకారం చుట్టారు... ఈ కార్యక్రమనికి మెదక్ కలెక్టర్ ప్రతీమా సింగ్, ఎస్పీ డి వి శ్రీనివాస్ రావు ముఖ్య అతిధిగా హాజరుయ్యారు, వారికి గ్రామస్తులు పూలు చల్లుతు ఘన స్వాగతం పలికారు, అనంతరం హెల్మెంట్ లు పెట్టుకుని ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించరు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ప్రాణ రక్షణ ద్యేయంగా నంద గోకుల్ గ్రామస్తులు చేసిన ఆలోచన బాగుందని జిల్లా ప్రజలు అందరు నందగోకుల గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని అన్ని గ్రామ పంచాయతీలలో నో హెల్మెంట్ బినో ఎంట్రీ అనే కార్యక్రమన్ని చెపట్టాలని కలెక్టర్ సూచించారు, ఇంట్లో నుంచి బయటకు వెల్లిన వ్యక్తి క్షేమంగా ఇంటికి తిరిగి రావాలంటే ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం వంటి అలవాట్లు ప్రమాదాలకు ప్రధాన కారణాలని తెలిపారు. హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి అని సూచించారు. ప్రతి ఒక్కరూ నిబద్ధతతో ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. మెదక్ ఎస్పీ డి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 1,70,000 మంది రోడ్డు ప్రమాదాల ద్వారా మృతి చెందితే.. తెలంగాణలో 7000 మంది మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు.. మెదక్ జిల్లాలో హత్యలు అత్యాచారాలు మెదక్ జిల్లాలో సంవత్సరంలో 30 జరిగితే, రోడ్డు ప్రమాదాల ద్వారా350 మరణాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశాడు, రోడ్డు భద్రత నియమాలు పాటించకపోవడం మద్యం సేవించి వాహనాలు నడపడం సీటు బెల్టు పెట్టుకోకపోవడం తదితర కారణాలవల్ల చాలామంది మృత్యువాత పడుతూ కుటుంబాలకు దూరమవుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ నందగోకుల గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని హెల్మెట్ ధరిస్తూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కోరారు. అనంతరం రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రతిజ్ఞ చేశారు... హెల్మెట్ వాడకం పై ఓ కానిస్టేబుల్ మిమిక్రీ అందర్నీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ తాసిల్దార్ శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి దేవకుమార్, సర్పంచ్ పాతూరు భాను, ఎంపీడీవో రాజిరెడ్డి, సీఐ వెంకటరా రాజా గౌడ్, డీఎస్పీ నరేందర్ గౌడ్, సంబంధిత పోలీసు యంత్రాంగం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం




**గంభీరావుపేట/మన వార్త/ప్రతినిధి ఏప్రిల్ 13**స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల గంభీరావుపేట ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి విజయలక్ష్మి అధ్యక్షతన ఐక్యుఎసి ఆధ్వర్యంలో వెబినార్ ఎఫ్ డి పి (ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం) ఎన్హాన్సింగ్ టీచింగ్ అండ్ లెర్నింగ్ స్కిల్స్ యూజింగ్ ఏఐ" అనే అంశం పైన ఐపిఈ (ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ప్రైజ్) హైదరాబాద్ తో కుదుర్చుకున్న కొలబరేషన్ లో భాగంగా ఈరోజు ఐపిఈ డైరెక్టర్ శ్రీ శ్రీనివాసమూర్తి మరియు రామకృష్ణ ప్రొఫెసర్ ఆఫ్ కామర్స్ ముఖ్య వక్తగా మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు టీచింగ్ నైపుణ్యాలను ఎలా సులభతరంగా బోధించవచ్చునని రకరకాల ఉదాహరణలతో సుమారు 100 మంది పైన ఆన్లైన్లో హాజరైన వారికి వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి మాట్లాడుతూ ఏ ఐ అనేది మన నిత్యజీవితంలో అత్యంత శక్తివంతమైనదనీ, అభివృద్ధి పథాన పయనించవచ్చుననీ, అభివర్ణిస్తూ రాబోవు కాలాన్ని శాసించే విధంగా పోటీ ప్రపంచంలో విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయ లోకమంతా ఏఐ పైన అవగాహన కలిగి ఉండాలని ఆశించారు. ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతమయ్యేలా కృషి చేసినందుకు డాక్టర్ వై. ఆంజనేయులు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంగ్లీష్ &ఐక్యూఏసి కోఆర్డినేటర్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి గారికి ముఖ్య వ్యక్తులకు ఐపిఈ మేనేజ్మెంట్ కి ఉపాధ్యాయులకు, విద్యార్థిని విద్యార్థులకు, అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎమ్. ప్రభాకర్ వైస్ ప్రిన్సిపల్, అధ్యాపకులు వి. వాణి, పి. ధర్మపురి, ఎ. మనోహర్, శ్రీనివాస్, భిక్షుయ్య, మరియు తదితర అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్యాల మండల బీజేపీ కార్యవర్గం ఎన్నిక



**మల్యాల ఏప్రిల్ 13 మన వార్త :** బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగిడి కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ముఖ్య నియామకాలు:ఉపాధ్యక్షులు: కోను శ్రీనివాస్, జి. గంగరాజు, ఓడ్నాల మారుతి, గడ్డం గంగయ్య. ప్రధాన కార్యదర్శులు: పొన్నం సాయి కుమార్, పిల్లి రాజశేఖర్. కోశాధికారి: పల్నాటి మల్లేశం. కార్యదర్శులు: కట్ట జ్యోతి, వి. లత, బి. రమ్య, కె. చంద్రశేఖర్. మోర్చా అధ్యక్షులుగా గౌతం కుమార్ (BJYM), కటకం లత (మహిళా), కె. రమేష్ (OBC), కె. లక్ష్మారెడ్డి (కిసాన్), ఎస్. టైటస్ (SC), సుల్తాన్ వెంకటేష్ (ST) నియమితులయ్యారు. వీరితో పాటు 32 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం మాట్లాడుతూ.. నూతన కార్యవర్గం సమన్వయంతో పనిచేస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

## సిసి రోడ్డు ప్రారంభోత్సవం...



**గంభీరావుపేట/మన వార్త/ప్రతినిధి ఏప్రిల్ 13** గంభీరావుపేట మండల కేంద్రంలోని పొన్నాల పల్లి గ్రామంలో సిసి రోడ్లు ప్రారంభించిన గ్రామ సర్పంచ్ బిజెపి మండల అధ్యక్షులు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ అన్నగారి సహకారంతో Nregs నిధుల ద్వారా పొన్నాలపల్లి గ్రామంలో సీసీ రోడ్ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల కేటాయించగా పనులు పూర్తి చేసుకొని ప్రారంభించి సర్పంచ్ పొన్నాల మహేష్ గారు మాట్లాడుతూ సంజయ్ అన్న గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా BJP మండల అధ్యక్షులు కోడె రమేశ్ మాట్లాడుతూ పొన్నాల పల్లె గ్రామ అభివృద్ధి నిధులు కేటాయించుటకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి గారికి నిధులు కేటాయించి గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న సంజయ్ కుమార్ అన్న గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు భవిష్య వాణి సుజాత బిక్షపతి ప్రొఫెసర్ కనకరాజు నాయకులు దేవరాజు దేవేందర్ యాదవ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమంలో పాల్గొన్న

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సబేర బేగం గౌస్



**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 13 :(మన వార్త ప్రతినిధి** ఎల్లారెడ్డిపేట మండలం బాకూర్ పల్లి గ్రామంలో, ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని మరియు నారాయణపూర్ గ్రామంలో, ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం లో పాల్గొని అనంతరం ఎల్లారెడ్డిపేట గ్రామపంచాయతీలో రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సాబేర బేగం, మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎల్లారెడ్డిపేట సిఐ, ఓ, వెంకటేష్ ,ఎంపీడీవో, సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు దొమ్మటి నరసయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ గౌస్ , ఏఎంసి వైస్ చైర్మన్ రామ్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు, గ్రామ ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ట్రాఫిక్ నియమాలు పాటించి సురక్షితంగా ప్రయాణించండి

**- అరైవ్-అలైవ్ కార్యక్రమంలో సీపీ గౌస్ ఆలాం..**

**శంకరపట్నం:ఏప్రిల్13(మనవార్త ప్రతినిధి)** వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించి సురక్షితంగా




గమ్యస్థానాలకు చేరుకోవాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలాం అన్నారు. శంకరపట్నం మండలం నల్ల వెంకయ్యపల్లి పాఠశాల ఆవరణలో ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో(అరైవ్-అలైవ్) భాగంగా రోడ్ సేఫ్టీ పై కేశవపట్నం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆటో,లారీ డ్రైవర్లకు,రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ గౌస్ ఆలాం మాట్లాడుతూ,,గత ఏడాది రహదారి ప్రమాదాల్లో 202 మంది మృతి చెందారని పేర్కొన్నారు. ఎక్కువ ప్రమాదాలు హెల్మెట్ ధరించకుండానే ద్విచక్ర వాహనదారులు మోటార్ సైకిల్ లు నడపడంతోనే ప్రమాదాలు చోటుచేసుకున్నాయని ఆయన పేర్కొన్నారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్,సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. మొలంగూర్ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో కంటి పరీక్షలను ప్రారంభించారు. వాహనదారులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రయాణించిన వాహనదారులను సీపీ సన్మానించారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు గ్రామాల్లో ప్రజలను చైతన్యవంతులు చేయాలని సూచించారు. మొలంగూర్ క్రాస్ రోడ్ వద్ద ప్రమాదాలు సంభవించడంతో రోడ్డు ప్రికాశన్ కోసం రహదారిని సీపీ పరిశీలించారు. అంతకుముందు కేశవపట్నం పోలీసులు స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేశారు. ప్రమాదాలు గురైన వ్యక్తిని సకాలంలో ఆసుపత్రికి తరలిస్తే రహవీర్ పథకం కింద రూ. 25,000 అందుతాయని సీపీ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో హుజురాబాద్ ఏసీపి మాధవి,సిఐ వెంకట్,ఎస్ఐ శేఖర్ రెడ్డి,ఆయా గ్రామాల సర్పంచులు మేడుదల నాగలక్ష్మి,పూదరి రాజు,గోదారి రాజేంద్రప్రసాద్,దుర్గపు సుజాత,ఊకంటి మాధవి,పులికోట ప్రేమలత,కర్కచంద్రశేఖర్ రెడ్డి,మాడ సుజాత,మారవేని రాజయ్య,కొయ్యడ కుమార్ యాదవ్,నెలవేణి మహేష్,చింతల లావణ్య,పురం అనూష,ఆయా గ్రామాల ఉపసర్పంచులు,వార్డు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## అంగనవాడీ కేంద్రానికి భూమి పూజ చేసిన సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్



**కల్వకుర్తి. ఏప్రిల్ 13 మన వార్తా ప్రతినిధి** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో సోమవారం అంగనవాడీ భవన నిర్మాణానికి సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడాతూ పిల్లలను దృష్టిలో ఉంచుకొని సరైన సదుపాయాలతో నూతన అంగన్వాడీల నిర్మాణాలు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ. 12లక్షల రూపాయలతో ప్రత్యేక నిధులు కేటాయించారని తెలిపారు. చిన్నారులకు అనువైన విధంగా అంగన్వాడి కేంద్రాలను ఏర్పాటు చేయడం హర్షం వ్యక్తంచేశారు. శాశ్వత భవనాలు ఏర్పాటు చేసి మౌలిక వసతులతో చిన్నారులకు మంచి సదుపాయాలుకల్పించేందుకు వీలుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సప్పిడి అంజనేయులు ముదిరాజ్,సెక్రటరీ రమేష్ నాయక్ నాయకులు, మాజీ సర్పంచ్ మణెమ్మ, మోహన్ రెడ్డి,యాదయ్య,జానయ్య,వార్డు మెంబర్ దొరుబాయి లాలమ్మ జంగయ్య, ప్రైమరి స్కూల్ ప్రధానోపాధ్యాయులు పావనిఅంగనవాడీ ఉపాధ్యాయులు పద్మ, లక్ష్మి దేవి, ఆయాలు, యువకులు యాదయ్య,శేఖర్, పాండు, రేలంగి,రమేష్ ,నర్సింహా ,కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## హెల్మెట్ ధరించండి ప్రాణాన్ని రక్షించుకోండి

**-వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ పిలుపు...**

**-చింతలపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక...**

**-గ్రామ ప్రజలు కోలాట బృందంతో ఘన స్వాగతం..**

**-కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజి గ్రామ సర్పంచ్ రజిత, గ్రామ వార్డు సభ్యులు..**



**ఎల్కతుర్తి ఏప్రిల్ 13 మన వార్త ప్రతినిధి** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామంలో జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్ హాజరయ్యారు ఈ సందర్భంగాసీపీ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ తీవ్రమైన ఎండలో కూడా ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ("Arrive Alive") క్షేమంగా వెళ్లి తిరిగి రండి. కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం ప్రజలు హెల్మెట్ ధరించి సురక్షితంగా ప్రయాణించడం అని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం త్రిబుల్ రైడింగ్ చేయకపోవడం మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం అత్యంత అవసరమని సూచించారు. గ్రామంలో 200 వాహనాలు ఉండగా 150 మందికి హెల్మెట్ ఉండడం శుభపరిణామమని మిగతావారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. త్వరలో మళ్లీ గ్రామాన్ని సందర్శిస్తానని తెలిపారు. మరో అతిథి డీసీపీ దార కవిత మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం ట్రాఫిక్ రూల్స్ డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి అంశాలపై ప్రజలు కచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. గ్రామ పంచాయతీ స్థాయిలో హెల్మెట్ లేకుండా ప్రయాణించరాదని తీర్మానం చేయడం అభినందనీయం అన్నారు. ఒక ప్రాణ నష్టం కుటుంబాన్ని ఎంతగా దెబ్బతీస్తుందో గుర్తుంచుకొని ప్రతి ఒక్కరూ సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు. మరో అతిథి కాజీపేట ఏసీపీ ఫింగిలి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ప్రయాణం సురక్షితంగా పూర్తి కావాలని ఇతరులకు హాని కలగకుండా ఉండాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ అవగాహన కార్యక్రమం ప్రజల ప్రాణ భద్రత కోసం ఎంతో ముఖ్యమని చెప్పారు. గ్రామంలో తీసుకున్న నిర్ణయం ఆదర్శంగా ఉండి హెల్మెట్ లేని వారిని గ్రామంలోకి అనుమతించకూడదన్న తీర్మానం ప్రశంసనీయం అన్నారు ఈ కార్యక్రమంలో సీఐ పులి రమేష్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ అక్కినేపల్లి ప్రవీణ్ కుమార్ గ్రామ ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సబ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహనా కార్యక్రమం



**చందుర్తి , ఏప్రిల్ 13 , మన వార్త.** చందుర్తి మండలం కిష్టంపేట గ్రామం లో సబ్ ఇన్స్పెక్టర్ జిల్లెల్ల రమేష్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహనా కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కిష్టంపేట గ్రామ పోలీస్ భూక్యా గంగారాం మాట్లాడుతూ,ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మండలంలో ప్రతి గ్రామం లో వాహనదారులతో సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. రోడ్డు భద్రతా వారోత్సవాలను ప్రతి సంవత్సరం నిర్వహించి వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పి స్తున్నామన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తమ వెంట ఉంచుకోవాలని కోరారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు మద్యం సేవించడం, సెల్ఫోన్ వాడడం నిషేధం అని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూడదని చెప్పుకొచ్చారు . అనంతరం నిబంధనలు పాటిస్తూ, వాహనాలు నడుపుతామని వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో కిష్టంపేట సర్పంచ్ మొకానపెల్లి దేవరాజు, రుద్రంగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరీం, గ్రామస్తులు గంగుల పరమేష్ , నారాయణ, రామకృష్ణ, నాగుల గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ధర్పల్లి మోడల్ కళాశాల విద్యార్థిని ఘనత-ఇంటర్ ఫలితాల్లో కే. మనస్విని టాపర్



**ధర్పల్లి, ఏప్రిల్ 13 (మానవార్త ప్రతినిధి):**ధర్పల్లి మండల కేంద్రంలోని ఆదర్శ (మోడల్) పాఠశాలకు చెందిన విద్యార్థిని కే. మనస్విని ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. ఇటీవల విడుదలైన ఫలితాల్లో ఆమె 985 మార్కులు సాధించి కళాశాల టాపర్గా నిలిచారు. ఈ సందర్భంగా సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మనస్వినిని ఘనంగా సన్మానించారు. సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్, సి.ఐ బిక్షపతి, ఉప సర్పంచ్ శ్రీకాంత్ ఆమెకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. మనస్విని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ గారు ఇతను ప్రభుత్వ ఉద్యోగా!సర్పంచ్ హా!

**-కలెక్టర్ స్పందన కోరుతున్న గ్రామస్తులు...**

**ఎల్కతుర్తి ఏప్రిల్ 13 మన వార్త ప్రతినిధి** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం చింతలపల్లె గ్రామంలో మహిళా సర్పంచ్



బొంకూరి రజిత విధుల్లో ఆమె భర్త ప్రభుత్వ ఉద్యోగి బొంకూరి రవీందర్ జోక్యం చేసుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామస్థుల ప్రకారం బొంకూరి రవీందర్ తరచూ సెలవులు తీసుకొని కొన్ని సందర్భాల్లో ఎటువంటి అనుమతి లేకుండానే గ్రామపంచాయతీ కార్యక్రమాల్లో పాల్గొంటూ సర్పంచ్ స్థానంలో వ్యవహరిస్తున్నారని పేర్కొంటున్నారు. ఆదివారాలు వంటి సెలవు రోజులలో కూడా గ్రామపంచాయతీకి సంబంధించిన విషయాల్లో నేరుగా జోక్యం చేసుకుని ప్రైవేట్ పంచాయతీలు నిర్వహిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ చర్యల వల్ల గ్రామంలో అతని ప్రభావం పెరిగి అనేక అనుచిత పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ తక్షణమే ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు బయటపెట్టి ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించినట్లయితే సంబంధిత అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అవసరమైతే సస్పెన్షన్ వంటి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. గ్రామపంచాయతీ పరిపాలనలో పారదర్శకత నిష్పాక్షికత కాపాడేందుకు కలెక్టర్ వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకుంటారని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# రైతన్నలు దళారులను నమ్మి మోసపోవద్దు

**-రైతన్నల కు అవగాహన కల్పించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ షేక్ సబేరా బేగం గౌస్....**

**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 13: (మన వార్తా ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ తేదీ:-13-04-2026 రోజున వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట మండలంలో గల ప్రభుత్వం ఆమోదించిన ఐకెపి మరియు పిఐసి సెంటర్లను ఉపయోగించుకోవాలని రైతన్నల కు సూచించారు ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ ఎస్.కె సవేరా బేగం మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన ప్రభుత్వ కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరకు దళారులకు తమ వరి ధాన్యం అమ్ముకొని నష్టపోవద్దని అలాగే తమ గ్రామాలలో కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేశామని అట్టి కొనుగోలు సెంటర్లను వినియోగించుకొని ఐకెపి సెంటర్లలో ధాన్యాన్ని ఆరబోయాలని ఏమాత్రం తడి లేకుండా వరి ధాన్యం మ్యాచర్ ఉండేలా చూసుకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇలా అన్నారు .



# రోడ్డు భద్రత అందరి బాధ్యత..!

**-జిల్లా రవాణా శాఖ అధికారి వి.లక్ష్మణ్..**

**-వాహనదారులతో ప్రతిజ్ఞ...**

**ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 13 : (మన వార్తా ప్రతినిధి)** రోడ్డుపై ప్రయాణించే ప్రతి వాహనదారుడు సామాజిక బాధ్యతగా భద్రత చర్యలు తీసుకోవాలని జిల్లా రవాణా శాఖ అధికారి వి.లక్ష్మణ్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ ఆఫీసులో సోమవారం ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక, 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ.. వాహనదారులందరూ భద్రత ప్రమాణాలను పాటించాలన్నారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం, నిదానంగా ప్రయాణించడం, రోడ్డు భద్రత సూచనలు పాటించాలన్నారు. సురక్షిత ప్రయాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు.. ప్రమాద రహిత సమాజం కోసం కృషి చేయాలని లక్ష్మణ్ కోరారు. ప్రాణాలు అమూల్యమైనవని, ప్రమాదాల నివారణను సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు. ఎవరికివారు జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలు జరగవని, మద్యం తాగి వాహనాలను నడపవద్దని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆఫీసుకు వచ్చిన వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం వి ఐ పృథ్వీరాజ్ వర్మ, రవాణా శాఖ సిబ్బంది కల్పన, రమ్య, సౌమ్య పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత పై అవగాహన కల్పించిన ఎస్సై సృజన...

**నార్సింగ్ ఏప్రిల్ 13( మన వార్త ప్రతినిధి)** నార్సింగి మండలం లోని పలు గ్రామ పంచాయతీ లలో ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా స్థానిక సర్పంచుల ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించి "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. నార్సింగి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ ఆకుల సుజాత మల్లేశ్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్ఐ బీమరి సృజన, తహసీల్దార్ గ్రేస్ బాయి, మండల వైద్యాధికారి డా వై. రవి కుమార్ పాల్గొని గ్రామ ప్రజలకు రోడ్డు ప్రమాదాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు, నాయకులు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడప రాదని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే పది వేల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. మైనర్ లకు వాహనాలు ఇస్తే వారిపై పెద్దల పై చర్యలు తీసుకుంటారని అన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ వాహనాలు నడపాలని, ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు, ఇతర వాహనాలు నడిపేవారు సీటు బెల్టు ఖచ్చితంగా పెట్టుకోవాలని, పరిమిత వేగంతో ప్రయాణం చేయాలని అన్నారు. వ్యతిరేక దిశ మార్గం (రాంగ్ సైడ్) లో వాహనాలు నడప కూడదని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలు ప్రజల భద్రత కోసం నియమించారని, రోడ్డు నియమాలు పాటిస్తూ ప్రయాణాలు చేసి క్షేమంగా గమ్యాన్ని చేరుకోవాలని అన్నారు. రోడ్డు ప్రమాదంలో ఇంటి యజమాని మృతి చెందితే అతనితో పాటు ఆ కుటుంబం మొత్తం వీధిన పడుతుందని, ఒక వేళ గాయపడి వైకల్యం సంభవిస్తే అతని తో పాటు ఆ కుటుంబం మొత్తం నరకం అనుభవించాల్సి వస్తుందని, తమ కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని వాహనాలు నడపాలని కోరారు. కార్యక్రమం లో భాగంగా సర్పంచ్ సుజాత అధ్యక్షతన రోడ్డు భద్రతా కమిటీని ఏర్పాటు చేశారు. అనంతరం గ్రామ సభలో అధికారులు గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించడం పై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో నాగభూషణం, ఉప సర్పంచ్ యెన్నం రాజేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు, ఆశాలు, అంగన్వాడీ టీచర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు




# ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు

**- మానకొండూర్ ఎమ్మెల్యే: డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ...**

**శంకరపట్నం:ఏప్రిల్13(మనవార్త ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ పథకంలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు.శంకరపట్నం మండలం కన్నాపూర్,రాజా పూర్,మెట్పల్లి,లింగాపూర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిర్మించిన ఇండ్లను ఆయన ప్రారంభించారు.మండలంలోని రాజాపూర్ గ్రామంలో శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు.అనంతరం రాజాపూర్ సర్పంచ్ కొంకటి రవి సొంత డబ్బులతో కొనుగోలు చేసిన వైకుంఠరతాన్ని ఎమ్మెల్యే గ్రామపంచాయతీకి అందజేశారు.ఆయన వెంట ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ తహసిల్దార్ సురేఖ,టీపీసీసీ సభ్యులు,మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్,ఏఎంసి వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి,జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కవ్వ పద్మ,మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు చింతిరెడ్డి పద్మ,ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు గొట్టే మధు,కన్నాపూర్ రాజాపూర్ లింగాపూర్ గ్రామాల పార్టీ అధ్యక్షులు తాటికొండ సదానంద చారి,చింతిరెడ్డి రాజి రెడ్డి,తడిసిన నారాయణరెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆడెపు అజయ్,యూత్ కాంగ్రెస్ నాయకులు ఇస్సామొద్దీన్, షారుక్,గండికోట రవి,భూమ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్లపై ధాన్యం పోయడం వలన యాక్సిడెంట్ అయినట్లయితే వారి పైన కఠిన చర్యలు

**-గజ్వేల్-సిఐ రవి కుమార్...**

**గజ్వేల్ ఏప్రిల్ 13, మన వార్త ప్రతినిధి** రోడ్ల పై ధాన్యం జొన్నలు కుప్పలు ఉండడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ఎంతో మంది చనిపోతున్నారని సాధ్యమైనంత వరకు రైతులు రోడ్ల పై ధాన్యం పోయారాదని గజ్వేల్ సిఐ రవి కుమార్ సూచించారు సోమవారం గజ్వేల్ సిఐ రవి కుమార్ మీడియాతో మాట్లాడుతూ రోడ్లపై ధాన్యం జొన్నలు పోయడం వల్ల వాహనదారులు, మోటార్ సైకిల్ వాహనదారులు రాత్రి సమయాలలో అది గమనించక కొంతమంది గాయాలపాలు కావడం, ప్రమాదం జరిగి చనిపోతున్నారని, బావి దగ్గర ఇండ్ల వద్ద లేదా ఇతర ప్రదేశాలలో ధాన్యం పోయడానికి ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దన్నారు. రోడ్లపై ధాన్యం పోసి రాత్రి సమయంలో నల్ల కవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల అది గమనించని మోటార్ సైకిల్ వాహనదారులు అవి తగిలి చనిపోవడం జరుగుతుందని, ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి రైతుకు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకోవాలని సూచించారు

## జంగిలోడి తండాలో ఐడీసీఎంఎస్ కొనుగోలు కేంద్రం ప్రారంభం రైతులకు నాణ్యమైన వడ్ల విక్రయంపై సూచనలు...



**సిరికొండ, ఏప్రిల్ 13 (మన వార్త ప్రతినిధి)**జంగిలోడి తండా గ్రామ పంచాయతీ పరిధిలో ఐడీసీఎంఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య గంగాధర్ పాల్గొని కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ వడ్లను దళారులకు అమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారానే విక్రయించాలని సూచించారు. రైతులకు లాభం చేకూరేందుకు ప్రభుత్వం ఈ కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. వడ్లను సరిగ్గా ఎండబెట్టి, తాలు లేకుండా శుభ్రంగా తీసుకురావాలని రైతులకు సూచించారు. నాణ్యత లేని వడ్లు తీసుకువస్తే రైస్ మిల్లుల్లో తరుగు తీసే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. అందువల్ల రైతులు నాణ్యమైన వడ్లను మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, కేంద్ర నిర్వాహకులకు సహకరించాలని కోరారు. ఈ చర్యలతో రైతులకు న్యాయమైన ధర లభించడంతో పాటు నష్టాలు తగ్గుతాయని ఆయన పేర్కొన్నారు.

# ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికిరెడీగాఉన్నారు

**-రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా ...**

**కల్వకుర్తి. ఏప్రిల్ 13 మన వార్త ప్రతినిధి** కెసిఆర్ తోనే తెలంగాణ అభివృద్ధి చెందిందని తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా మళ్లీ బి ఆర్ ఎస్ పార్టీదే విజయం అని తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తాలు అన్నారు. ఇటీవల జరిగిన ఆమనగల్లు మున్సిపాలిటీ ఎన్నికలలో 8వ వార్డు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థిగా ఎనుముల రమేష్ ఎన్నికైన సందర్భంగా ఉప్పల వెంకటేష్ గుప్తా, గంప వెంకటేష్ గుప్తాలు కౌన్సిలర్ రమేష్ కు శాలువాతో సన్మానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి పని చేయాలని సూచించారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పదేళ్లలో కెసిఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. ఎనిమిదో వార్డు కౌన్సిలర్ గా గెలిచిన ఎనుముల రమేష్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుతో పాటు ప్రజలకు సేవ చేసి మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. కాలనీలో మౌలిక వసతులుకల్పనకుప్రత్యేకంగా దృష్టి సారించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాడుగుల పిఏసిఎస్ చైర్మన్ తిరుమలరెడ్డి, చెన్నారం మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు మహేష్,శివ,విక్కీతదితరులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ దేవనాథ్ జీయర్ స్వామికి ఆహ్వాన పత్రిక అందజేసిన గాడిపల్లి అనూప్



**గజ్వేల్ ఏప్రిల్ 14 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక హైదరాబాద్ ముచ్చింతల్ లోని చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో సోమవారం గజ్వేల్ కు చెందిన యువ నాయకుడు అనూప్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ దేవనాథ్ జీయర్ స్వామికి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేశారు, ఈ సందర్భంగా గాడిపల్లి అనూప్ మాట్లాడుతూ, కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహంతో అందరూ బాగుండాలని కోరుకుంటూ గజ్వేల్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలలో పాల్గొనవలసిందిగా చిన్న జీయర్ స్వామి, వారి అత్యంత సన్నిహితులు దేవనాథ్ జీయర్ స్వామికి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని వారు అందుకు అంగీకరించి తప్పకుండా వేడుకల్లో పాల్గొంటామని తెలియజేయడం జరిగిందని వారు మంగళవారం గజ్వేల్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో పాల్గొంటామని హామీ ఇవ్వడం జరిగిందని, సాయంత్రం జరిగే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణం లో పాల్గొంటారని అన్నారు, గజ్వేల్ తో పాటు పరిసర ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం విజయవంతం చేసి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని గాడిపల్లి అనూప్ కోరారు

# ఇంటర్ ఫలితాల్లో గజ్వేల్ గర్ల్స్ ఎడ్యుకేషన్ హబ్ జయకేతనం

**-ఉత్తమ విద్యా బోధనే లక్ష్యం ప్రిన్సిలర్ జ్యోతిర్మయి...**

**గజ్వేల్ ఏప్రిల్ 13 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ గర్ల్స్ ఎడ్యుకేషన్ హబ్ లో ప్రతిభ చాటిన బాలికలను అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం సిద్దిపేట జిల్లా గజ్వేల్ గర్ల్స్ ఎడ్యుకేషన్ హబ్ బాలికల జూనియర్ కళాశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి సత్తా చాటిన బాలికలు విడుదల అయిన ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ ఒకేషనల్ లో యస్ .నందిని 490/500, సైన్స్ లో ఆర్.సుమన 448/470 , ఆర్ట్స్ గ్రూప్ లో ఎన్. ఆకాంక్ష 961/500, ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ లో సైన్సులో ఏం.సాయి ప్రియ 963//1000 మరియు వైశాలి 950/1000, ఆర్ట్స్ గ్రూపులో ఏం.స్పందన 936/1000, సెకండ్ ఇయర్ ఒకేషనల్ లో కె.ముధుత 950/1000, ప్రతిభ కనబరిచారు. ఫస్ట్ ఇయర్ లో 74 శాతం, సెకండ్ ఇయర్ లో 76 శాతం మొత్తం కళాశాల ఉత్తీర్ణత శాతం 75 శాతం, ఉత్తీర్ణులైన విద్యార్థునులకు అభినందనలు తెలిపిన కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, ఇలా చాలా మంది బాలికలకు 90% మార్కులు రావడంతో వారి కుటుంబాల్లో ఆనందం వెల్లి విరిసింది, ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్, జ్యోతిర్మయి విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ, గర్ల్స్ ఎడ్యుకేషన్ హబ్ లో ఉత్తమ విద్య అందించడమే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని అన్నారు.




# హనుమాన్ దేవాలయం వద్ద సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

**-ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి..**

**గజ్వేల్ ఏప్రిల్ 13 మన వార్త ప్రతినిధి** అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని డిసిసి అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి అన్నారు సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ 16వ వార్డు అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు , ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, కౌన్సిలర్ నాయిని సత్యలక్ష్మి యాదగిరి మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు, హనుమాన్ స్వామి ఆలయ ప్రాంగణంలో సిసి రోడ్డు నిర్మాణం కోసం భూమి పూజ చేయడం జరిగిందని అలాగే వార్డులో మౌలిక సదుపాయాల కల్పన కోసం, కృషి చేస్తామని, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని, ఎన్నికల వరకు పార్టీలు అని ఎన్నికల అనంతరం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఏ ఏం సి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్, కొమురవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్,నాయకులు సిద్ది బిక్షపతి,సుఖేందర్ రెడ్డి, గాడి పల్లి శ్రీనివాస్, మతీన్, జంగం రమేష్ , కొండల్ రెడ్డి,పోచయ్య,నాగరాజు నేత, ప్రేమ్ కుమార్, దూబకుంట లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు



# గుంట నక్కల చేతుల్లో బిఆర్ఎస్ పార్టీ బంది అయ్యింది

**-కవితను విమర్శించి చేతగానితనాన్ని బయట పెట్టుకున్న కేటీఆర్...**
**-కవిత జైలుకెళ్లి పార్టీ అధినేత కేసిఆర్ పరువు కాపాడింది...**



**గజ్వేల్ ఏప్రిల్ 13 మన వార్త ప్రతినిధి** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు చూస్తుంటే పార్టీ గుంట నక్కల చేతుల్లో బందీ అయినట్లు అర్థమవుతుండగా, జాగృతి అధ్యక్షురాలు కవితను విమర్శించి ఆయన కేటీఆర్ తన చేతగానితనాన్ని బయట పెట్టుకున్నట్లు జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ విమర్శించారు. సోమవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీకి మనుగడ కష్టం కావడంతోనే కవిత సాహసోపేత నిర్ణయం తీసుకుందని తెలిపారు. అయితే తప్పులను సరిదిద్దుకుంటామని కేటీఆర్ అంటుండడంతో పార్టీ ఓటమికి తామే బాధ్యులమని ఒప్పుకున్నట్లు అయ్యిందని ఎద్దేవా చేశారు. తండ్రిని ఏడిపించొద్దు అనే వ్యాఖ్యలు చూస్తుంటే ఆయన నాయకత్వ పటిమ, ఆయనలోని బేలతనశీ, చేతగానితనాన్ని బహిర్గతం చేసిందని చెప్పారు. అయితే పార్టీ అధినేత కేసీఆర్ తీవ్ర మనోవేదనలో ఉన్నారని చెప్పడంతో పార్టీ పతనావస్థకు చేరిందనడానికి ఒక స్పష్టమైన నిదర్శనమని అన్నారు. ఈ దారుణమైన పరిస్థితి వస్తుందని కవిత గత ఏడాది కిందటే హెచ్చరిస్తూ కేసీఆర్ చుట్టూ దయ్యాలు చేరినట్లు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఎంత మొత్తుకున్నప్పటికీ కేటీఆర్ పట్టించుకోలేదని, ఫలితంగా పార్టీ గుంట నక్కల చేతుల్లోకి వెళ్లిందని పేర్కొన్నారు. తన చేతగాని తనాన్ని జాగృతి అధ్యక్షురాలు కవితపై నెట్టడం తగదని, కేసీఆర్ మానస పుత్రికగా పెంచుకున్న ఉద్యమ పార్టీని, ఈ దయ్యాలు చెరబట్టి జనానికి దూరం చేస్తుంటే కెసిఆర్ తట్టుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తమ స్వార్థం కోసం పార్టీని బలిపెడతారని, అవసరమైతే తండ్రీకొడుకులను కూడా బలి తీసుకుంటారని కవిత వివిధ సందర్భాల్లో చెప్పినట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలో కవితకు పెరుగుతున్న ప్రజాదరణ దృష్టిలో పెట్టుకొని 'జైలుకు వెళ్లిన వాళ్లంతా సీఎంలు కాలేరు' అని కేటీఆర్ తన అక్రోశాన్ని వెళ్ళగక్కినట్లు చెప్పారు. తండ్రి కెసిఆర్ ను రాజకీయంగా కాపాడడానికి ఆడబిడ్డ జైలు జీవితం గడిపితే త్యాగమని అనిపించడం లేదా అని ప్రశ్నించారు. వైఫల్యాల పరంపరతో ఇంటి ఆడబిడ్డ కవితను దూరం చేసుకున్న కేటీఆర్ ఇప్పుడు పార్టీని కూడా చేజార్చుకుంటున్నట్లు విమర్శించారు. రాష్ట్ర ఏర్పాటులో భాగంగా కవిత 20 ఏళ్లుగా చేసిన ఉద్యమాలు, పోరాటాలు ప్రస్తుతం గుర్తుండకపోగా, కమీషన్ల కోసం పాకులాడే ఫక్తు రాజకీయ పార్టీగా మారిశీదని ఆరోపించారు.సంపూర్ణ వికాస తెలంగాణ కోసం కవిత సాగిస్తున్న ఈ ప్రయాణానికి కేటీఆర్ మద్దతు ఇవ్వడం తప్ప చేయగలిగిందేమీ లేదని వివరించారు.

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ కో-ఆప్షన్ సభ్యునిగా అవకాశం ఇవ్వాలి

**-ఉద్యమ నాయకుడు మహమ్మద్ లతీఫ్ విన్నపం..**



**గజ్వేల్, ఏప్రిల్ 13 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పాలకవర్గంలో కో-ఆప్షన్ సభ్యునిగా తనకు అవకాశం కల్పించాలని ఉద్యమ నాయకుడు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ లతీఫ్ పార్టీ అధిష్టానాన్ని, స్థానిక నాయకత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ పట్ల తనకున్న నిబద్ధతను, తెలంగాణ ఉద్యమ సమయం నుండి, పార్టీ ఆవిర్భావం నుండి బిఆర్ఎస్ బలోపేతం కోసం ఒక క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పనిచేశానని, గత రెండు మున్సిపల్ ఎన్నికలలో తాను పోటీకి సిద్ధపడినప్పటికీ, పార్టీ ప్రయోజనాల దృష్ట్యా అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి వెనక్కి తగ్గానని, రెండు పర్యాయాలు తనకు పోటీ చేసే అవకాశం దక్కలేదని, గత మున్సిపల్ ఎన్నికల సమయంలో పోటీ నుండి తప్పుకుంటే, ఖచ్చితంగా కో-ఆప్షన్ సభ్యునిగా అవకాశం కల్పిస్తామని అప్పట్లో నాయకులు హామీ ఇచ్చారన్నారు. పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న తనలాంటి కార్యకర్తలకు గుర్తింపునివ్వాలని, ఇచ్చిన హామీ మేరకు ఈసారి జరిగే కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికలలో తనకు ప్రాధాన్యతనిచ్చి సేవలందించే అవకాశం కల్పించాలన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు, ఉద్యమ సమయంలో వెన్నంటి నిలిచిన కార్యకర్తగా నాకు ఈసారి న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నాను అని అన్నారు.

# పిడిచెడ్ లో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన సదస్సు

**-ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి గజ్వేల్ పోలీసులు...**



**గజ్వేల్ ఏప్రిల్ 13 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ మండలం పిడిచెడ్ గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన సదస్సును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గజ్వేల్ ట్రాఫిక్ సిఐ ఎం. మురళి, గజ్వేల్ టౌన్ సిఐ ఏ. రవికుమార్ హాజరై గ్రామ ప్రజలకు రోడ్డు భద్రతపై కీలక సూచనలు చేశారు. వాహనదారులు ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని గజ్వేల్ ట్రాఫిక్ సిఐ ఎం. మురళి సూచించారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్ వల్ల జరిగే ప్రాణాపాయాల గురించి వివరిస్తూ, అజాగ్రత్తగా వాహనాలు నడిపి అమూల్యమైన ప్రాణాలను బలి తీసుకోవద్దని గజ్వేల్ టౌన్ సిఐ ఏ. రవికుమార్ కోరారు. గ్రామంలో రోడ్డు భద్రతను పర్యవేక్షించేందుకు సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ, ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు మరియు గ్రామ యువతతో కలిసి ప్రత్యేకంగా రోడ్డు భద్రత కమిటీని ఏర్పాటు చేశారు. గ్రామ సభకు హాజరైన ప్రజలందరితో రోడ్డు భద్రత నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. గ్రామ సర్పంచ్ సహకారంతో పిడిచెడ్ గ్రామంలోని రోడ్డు గుంతలను పూడ్చివేసి, ప్రయాణాన్ని సులభతరం చేసేలా చర్యలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ ట్రాఫిక్ సిఐ ఎం. మురళి, టౌన్ సిఐ ఏ. రవికుమార్ తో పాటు డి.ఐ. సిహెచ్. ముత్యం రాజు, ఎస్సై నవీన్, గ్రామ సర్పంచ్ పెద్దిరెడ్డి అశోక్ రెడ్డి, ఉప సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ, పాఠశాల ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, గ్రామ యువత మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత ప్రమాణాలు తప్పక పాటించాలి...

**-వెల్దండ సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డి.సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్...**
**-సబ్ ఇన్స్పెక్టర్ కురుమూర్తి...**



**కల్వకుర్తి. ఏప్రిల్ 13 మన వార్తా ప్రతినిధి** కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండల కేంద్రంలో రోడ్డు భద్రత పోలీస్ సూచనలు ప్రతి ఒక్కరూ పాటించాలని వెల్దండ సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులలో భాగంగా అరైవ్ అలీవ్ క్యాంపెయిన్ -2026 ట్రాఫిక్ రూల్స్ పైన అవగాహన కార్యక్రమం గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా వెల్దండ సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డి,సబ్ ఇన్స్పెక్టర్ కురుమూర్తి పాల్గొని మాట్లాడారుమైనర్ బాలురకు వాహనాలుఇవ్వకూడదని,ప్రతిఒక్కరు తప్పనిసరి హెల్మెట్ వాడాలని సూచించారు, ట్రాఫిక్ నిబందనలు పాటించి ప్రమాదాలు జరగకుండా జాగ్రత పడాలని అన్నారు,వివిద పనులపైవాహనములు నడుపువారు క్షేమంగా తిరిగి రావాలని విజ్ఞప్తి చేసారు , ఏదైనా జరగరాని, సంఘటన జరిగితే వారి కుటుంబం పడే బాధ వర్ణనాతీతం అని తెలిపారు.ఏ సమస్యలు వచ్చినా పోలీసు వ్యవస్థ అండగా ఉంటుందని తెలిపారు. పోలీసులతో సమన్వయం కోసం గ్రామ సభ్యులతో కమిటీ ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శి గిరి, వార్డు సభ్యులు పాలాది మల్లీశ్వరి రంగనాథం, గుద్దటి కిష్టల్, మసిగుండ్ల వెంకటేష్,పిల్లి దేవేందర్, బాదేపల్లి రమేష్, ఎస్ శేఖర్, రవీందర్ రెడ్డి, నాయకులు రషీద్, మట్ట భరత్,తిరుపతి రెడ్డి, ముదిగొండ రమేష్, మరేపల్లి శ్రీను , పుల్లయ్య, విష్ణు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ ను అభినందించిన ఎస్ఐ



**జహీరాబాద్, ఎప్రిల్ 13 (మన వార్త):** ఆటోలో మర్చిపోయిన బంగారం ను, మొబైల్ ఫోన్ ను అప్పజెప్పిన ఆటో డ్రైవర్ ను జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కె వినయ్ కుమార్ అభినందించారు. జ్యోతి భర్త మాధవ్ నివాసం గాంధీనగర్ జహీరాబాద్ పట్టణం అను మహిళ రామ్ నగర్ లో ఆటో ఎక్కి జహీరాబాద్ బస్టాండ్ కు వచ్చి దిగి ఆటోలో తన మొబైల్ ఫోన్, రెండు మాసాల బంగారం మర్చిపోయింది. గమనించిన ఆటో డ్రైవర్ మహమ్మద్ సలాద్దీన్ నివాసం సత్వర్ గ్రామం అను అతను జహీరాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ కు వెళ్ళి, విషయాన్ని ఎస్ఐ కె వినయ్ కుమార్ కు వివరించాడు. ఆటో డ్రైవర్ నుండి మహిళ మరిచిపోయిన వస్తువులను సేకరించిన ఎస్ఐ బాధితురాలికి అప్పజెప్పి, తన నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్ ను శాలువాతో సత్కరించి అభినందించారు.

# అల్వాల్‌లో అర్ధరాత్రి డీజే దుమారం...

**-ఇద్దరిపై కేసులు...**

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా,ఏప్రిల్ 13 మన వార్త :** అల్వాల్ పరిధిలో రాత్రి వేళల్లో అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బందులు కలిగించిన ఘటనలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నారు. సోమవారం తెల్లవారుజామున రెండు వేర్వేరు ప్రాంతాల్లో శబ్ద కాలుష్యానికి కారణమైన వారిపై కేసులు నమోదు చేశారు.మొదటి ఘటనలో, ఒం శ్రీ సాయి నగర్ కాలనీలో తెల్లవారుజామున 1:15 గంటల సమయంలో వివాహ భరాత్ కార్యక్రమంలో అధిక శబ్దంతో డీజే సౌండ్ సిస్టమ్ వినియోగిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. అల్వాల్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ మోహన్ పర్యవేక్షణలో అక్కడికి చేరుకున్న పోలీసులు, అనుమతి లేకుండా భారీ శబ్దంతో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఈ ఘటనపై నిర్వాహకుడు జె. శ్రీనివాస్ యాదవ్ మరియు సౌండ్ సిస్టమ్ ఆపరేటర్ బెహరాం దారువాలాపై భారతీయ న్యాయ సంహిత (బిఎన్ ఎస్) సెక్షన్లు 223(ఏ), 280, 292 కింద కేసు నమోదు చేశారు.ఇక రెండో ఘటనలో, వెస్ట్ వెంకటాపురం వెంకటేశ్వర కాలనీలో తెల్లవారుజామున 12:20 గంటల సమయంలో డయల్-100కు వచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు స్పందించారు. అక్కడ గట్టిగా సంగీతం ప్లే చేస్తూ డ్యాన్స్‌లు చేస్తున్నట్లు గుర్తించారు. పోలీసుల సూచనలు పట్టించుకోకుండా శబ్దాన్ని కొనసాగించడంతో నిర్వాహకుడు జి. తరుణ్ గౌడ్‌పై అదే చట్టాల కింద కేసు నమోదు చేశారు.పోలీసుల హెచ్చరిక:రాత్రి వేళల్లో అనుమతి లేకుండా అధిక శబ్దంతో కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. ప్రజల ప్రశాంతతకు భంగం కలిగించే శబ్ద కాలుష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు.




# స్వీయ క్రమశిక్షణతో రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి

**-ఎస్పీ రోహిత్ రాజు..**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 13( మన వార్తా ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాపాల్వంచ పోలీసుల ఆధ్వర్యంలో ఎం సి బి టి ఐటిఐ కళాశాలవిద్యార్థులకు ఏర్పాటు చేసిన అరివె- ఆలివ్ అవగాహనా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్పీ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి,ప్రజలలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్రివే- ఆలివ్-2026 కార్యక్రమంలో భాగంగా సోమవారం పాల్వంచ పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో కళాశాల నందు ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు.ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరు రోజుల పాటు రోడ్డు ప్రమాదాలను నియంత్రిండానికి ఏర్పాటు చేసిన అరీవే ఆలివ్ క్యాంపెయిన్-2026లో భాగంగా సోమవారం నాడు విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన కల్పించారు.పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణ పోలీసులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో విద్యార్దినీ,విద్యార్థులు పాల్గొన్నారు.సుమారుగా 300 మంది విద్యార్థిని,విద్యార్థులు హాజరయ్యారు.ఎస్పీతో పాటు కొత్తగూడెం మున్సిపల్ కమీషనర్ సుజాత,ఆర్టీఓ వెంకటరమణ,స్థానిక కార్పొరేటర్ నూకల సరిత,మెడికల్ ఆఫీసర్ రామ్ ప్రసాద్,మొహమ్మద్ అలీ,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,పాల్వంచ సీఐ సతీష్,ఎస్సైలు నాగరాజు జీవన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం,సీటు బెల్ట్ ప్రాధాన్యత,డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి విద్యార్థులకు వివరించారు.రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే రోడ్డు ప్రమాదాలను నియంత్రిచ్చువచ్చని అన్నారు.రోడ్డుపై విధులలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా,లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ,నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించే విధంగా సివిక్ సెన్స్ ను కలిగి ఉండాలని కోరారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు,ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్,సెల్‌ఫోన్ డ్రైవింగ్,రాంగ్ రూట్,సిగ్నల్ జంపింగ్,ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు.విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ తమ తల్లీదండ్రుల ఆశయాలకు తగ్గట్టుగా నడుచుకుంటూ మంచిగా చదువుకుని క్రమశిక్షణతో ఉన్నతస్థాయికి ఎదగాలని అకాక్షించారు.అనంతరం రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేశారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించండి క్యాన్సర్.భారినపడకండి: డాక్టర్ తుకారం రాథోడ్ డి ఎం హెచ్ ఓ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 13 (మన వార్తా ప్రతినిధి )** భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఆరోగ్య శాఖ అధికారి తుకారాం రాథోడ్ , ఎల్ టి ఫార్మసీ ఆఫీసర్, నెలవారి సమీక్ష సమావేశంలో భాగంగా ఆలోచన మీటింగ్ హాల్ నందు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం మన జీవితంలో భాగమైపోయిందని దాని వలన అనేక అనర్ధాలు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ముఖ్యంగా అనేకమంది క్యాన్సర్ బారిన పడుతున్నారని తెలియజేశారు, ఆరపదార్ధాలు త్రాగునీరు వంటి వాటికి ప్లాస్టిక్ వాడకాన్ని ఉపయోగించకూడదని, మన నిత్య జీవితంలో ప్లాస్టిక్ ని దూరం పెట్టాలని, బయట ఆహార పదార్థాలను తినకూడదని , నూనెలు రీసైక్లింగ్ చేసి వాడుతున్నందువలన క్యాన్సర్ వచ్చే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయని తెలియజేశారు, ప్రతిరోజు 5 లీటర్ల నీరు త్రాగాలని అలాగే శారీరక శ్రమ ఎక్సర్సైజులు నడక యోగా చేయాలని తెలియజేశారు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన జిల్లా ఏజెన్సీ జిల్లా అయినందువలన మన దగ్గరికి వచ్చే పేద రోగులకు అన్ని రకాల వైద్య సేవలు అందించాలని వారికి అవసరమైన మందులు ఇవ్వాలని రక్తపరీక్షలు నిర్వహించాలని తెలియజేశారు ఉద్యోగులు అందరూ సమయపాలన పాటించాలని ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు డ్యూటీలో ఉండాలని విధులలో ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించనని తెలియజేశారు , క్యాన్సర్ నివారణకు వేసే హెచ్ పి వి వ్యాక్సిన్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని అర్హులైన యుక్త వయసు బాలికలకు అందరకు హెచ్ పి వి వ్యాక్సిన్ వేయించేలాగా ప్రోత్సహించాలని తెలియజేశారు.భద్రాద్రి జిల్లా లో ఆరోగ్య సూచికలలో ముందు ఉంచాలని అందుకు మీరందరూ బాధ్యతగా పనిచేయాలని ఆరోగ్య సిబ్బంది ఆసుపత్రికి వచ్చే ప్రజలతో సత్ప్రవర్తనతో అభిమానంగా పలకరించాలని, ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించని, జిల్లాలో ఉన్న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, బస్తీ దవాఖానలు , పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లలో ఆకస్మికతని తనికి చేస్తానని సిబ్బంది ఎవరు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించిన సమయపాలన పాటించకపోయినా శాఖ పరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు పాముకాటు , కుక్కకాటు మందులు ఎల్లవేళలా అందుబాటులో ఉంచుకోవాలని తెలియజేశారు.ఎండాకాలం దృశ్య వడ దెబ్బ తగలకుండా ప్రజలకు ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలియజేశారు.సికిల్ సెల్ , తల సేమియా, హచ్ ఐ వి, వ్యాధిల పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు.టీ బి అనుమానిత వ్యక్తుల నుండి స్పుటం శాంపిల్ సేకరించాలని , బి పీ సుగర్ మందులు అందుబాటులో ఉంచుకోవాలని తెలియజేశారు. ఐ హెచ్ ఐ పీపోర్టల్ లో ప్రగతి నివేదికలు ప్రతిరోజు ఆన్లైన్ చేయాలనితెలియజేశారు.ఈ కార్యక్రమంలో సాయి కల్యాణ్ కొత్తగూడెం, రాందాస్ మలేరియా సొమ్లా , రాంప్రసాద్ కుమార స్వామి ఎల్టీలు ఫార్మసీ ఆఫీసర్స్ పాల్గొన్నారు

# తెలుగు అబ్బాయిని పెళ్లి చేసుకో అల్లు అరవింద్



**హైదరాబాద్,** డెకాయిట్ సినిమా విడుదలైన కొద్ది రోజుల్లోనే ప్రేక్షకుల్లో చర్చనీయాంశంగా మారింది. అడివి శేష్, మృణాల్ ఠాకూర్ జంటగా నటించిన ఈ లవ్ అండ్ యాక్షన్ థ్రిల్లర్‌కు తొలిరోజు మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ, బాక్సాఫీస్ వద్ద మంచి ఓపెనింగ్స్ సాధించింది. ఈ సందర్భంగా చిత్ర బృందం నిర్వహించిన విజయోత్సవ కార్యక్రమం సందడిగా జరిగింది. ఈ వేడుకకు నాగ్ అశ్విన్, నందిని రెడ్డి, అల్లు అరవింద్, బన్నీ వాసు, స్వప్న దత్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన అల్లు అరవింద్, హీరో అడివి శేష్‌పై ప్రశంసలు కురిపించారు. శేష్ మంచి కథలను ఎంచుకుంటూ ప్రేక్షకుల మనసులను గెలుచుకుంటున్నాడని, డెకాయిట్ లాంటి పాత్రలు అతనికి బాగా సరిపోతాయని అన్నారు. అలాగే ఈ సినిమా కోసం నిర్మాత సుప్రియ యార్లగడ్డ చేసిన కృషిని ప్రత్యేకంగా గుర్తుచేశారు. సినిమా గురించి మాట్లాడుతూ, ప్రేమ కథను క్రైమ్ నేపథ్యంతో మేళవిస్తూ చాలా అందంగా తెరకెక్కించారని చెప్పారు. దర్శకుడు షానిల్ డియో పనితీరును మెచ్చుకుంటూ, ఎడిటింగ్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని పేర్కొన్నారు. ఎడిటర్ పవన్ కళ్యాణ్ చేసిన పనిని కూడా ఆయన అభినందించారు. ఇక హీరోయిన్ మృణాల్ ఠాకూర్ నటనపై కూడా ప్రశంసలు గుప్పించారు. సీతారామం సినిమాలో సీత పాత్రలో మెప్పించిన ఆమె, ఈ సినిమాలో సరస్వతి పాత్రలో మరింత భావోద్వేగంతో నటించిందని అన్నారు. అయితే ఈ కార్యక్రమంలో అల్లు అరవింద్ చేసిన వ్యక్తిగత వ్యాఖ్యలు ప్రత్యేకంగా ఆకర్షించాయి. మృణాల్ ఠాకూర్ తెలుగు అబ్బాయిని పెళ్లి చేసుకుని ఇక్కడే స్థిరపడాలని ఆశీర్వదించారు. గతంలో లావణ్య త్రిపాఠికి కూడా ఇలానే చెప్పగా, ఆమె వరుణ్ తేజ్‌ను వివాహం చేసుకున్న విషయాన్ని గుర్తుచేశారు. ఈ వ్యాఖ్యలపై మృణాల్ సిగ్గుపడుతూ నవ్వడం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.

# గోపీచంద్ 'భరతవర్ష' గ్లింప్స్ విడుదల



**హైదరాబాద్,** యాక్షన్ హీరో గోపీచంద్ మరో భారీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. వరుస పరాజయాల తర్వాత ఘన విజయం కోసం ఎదురుచూస్తున్న ఆయన ఈసారి పూర్తిగా భిన్నమైన కథతో 'భరతవర్ష' అనే శక్తివంతమైన శీర్షికతో కొత్త చిత్రాన్ని ప్రకటించారు. టైటిల్ గ్లింప్స్ విడుదలైన వెంటనే ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా విడుదలైన గ్లింప్స్‌లో గోపీచంద్ యోధుడిగా కనిపిస్తూ అభిమానులను ఆకట్టుకున్నారు. శత్రువులను ధైర్యంగా ఎదుర్కొంటూ యుద్ధరంగంలో విరుచుకుపడే సన్నివేశాలు రోమాలు నిక్కబొడుచుకునేలా ఉన్నాయి. అద్భుతమైన దృశ్యాలు, నేపథ్య సంగీతం, యాక్షన్ అంశాలు అన్నీ కలిసివచ్చి ఈ సినిమా భారీ స్థాయిలో రూపొందుతున్నట్లు సంకేతాలు ఇస్తున్నాయి. 'భరతవర్ష' అనే పేరుకు కూడా ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. పురాణాల ప్రకారం హిమాలయాల నుంచి సముద్రం వరకు విస్తరించిన అఖండ భారతాన్ని సూచించే పేరే భరతవర్షం. చక్రవర్తి భరతుడి పేరుమీదుగా ఈ పేరు వచ్చినట్లు చెబుతారు. ఈ నేపథ్యంలో ఈ చిత్రం దేశభక్తి, చరిత్ర, పురాణ అంశాలను మేళవించిన పీరియాడికల్ యాక్షన్ కథగా రూపొందుతున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో గోపీచంద్ సరసన రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఆమె పాత్ర కూడా కథలో కీలకంగా ఉండబోతుందని తెలుస్తోంది. అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ఈ సినిమాను నిర్మిస్తున్న మేకర్స్ ఎక్కడా రాజీ పడటం లేదని సినీ వర్గాలు చెబుతున్నాయి. గోపీచంద్ కెరీర్‌లో ఇది కీలక మలుపు కావొచ్చనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. త్వరలోనే విడుదల తేదీపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

# ఎన్నికలతో మ్యాచ్‌ల మార్పు




**ముంబై,** ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌కు ఎన్నికల ప్రభావం మరోసారి పడింది. దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో జరుగుతున్న అసెంబ్లీ, మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ప్రకటించిన షెడ్యూల్‌లో మార్పులు చేస్తూ రెండు ముఖ్య మ్యాచ్‌ల వేదికలను మార్చింది. మాజీ ఛాంపియన్ జట్లైన గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్ కింగ్స్ మధ్య జరగాల్సిన మ్యాచ్‌లను బీసీసీఐ మార్పు చేసింది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 26న అహ్మదాబాద్‌లోని స్టేడియంలో ఈ రెండు జట్లు తలపడాల్సి ఉంది. అయితే అదే రోజున గుజరాత్ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్నందున భద్రతా కారణాల దృష్ట్యా మ్యాచ్ వేదికను మార్చాలని నిర్ణయించారు. దాంతో ఆ మ్యాచ్‌ను చెన్నైలోని చెపాక్ మైదానానికి తరలించారు. ఇప్పుడు ఈ మ్యాచ్ చెన్నై వేదికగా మధ్యాహ్నం మూడు గంటల ముప్పై నిమిషాలకు జరగనుంది. ఇదే సమయంలో మే 21న చెన్నైలో జరగాల్సిన మ్యాచ్‌ను అహ్మదాబాద్‌కు మార్చారు. ఈ మార్పుతో రెండు జట్ల మధ్య మ్యాచ్‌ల వేదికలు పరస్పరం మార్చినట్లయ్యాయి. ప్లే ఆఫ్స్ రేసు ఆసక్తికరంగా మారుతున్న సమయంలో ఈ మార్పులు రావడం అభిమానుల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఐపీఎల్‌లో ప్రతి మ్యాచ్ కీలకంగా మారిన వేళ, వేదికల మార్పు జట్ల ప్రదర్శనపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు. చెన్నై మైదానం స్పిన్ బౌలర్లకు అనుకూలంగా ఉండగా, అహ్మదాబాద్ పిచ్ బ్యాటర్లకు కొంత అనుకూలంగా ఉంటుందని అంటున్నారు. మొత్తానికి ఎన్నికల నిర్వహణ, భద్రతా ఏర్పాట్ల దృష్ట్యా తీసుకున్న ఈ నిర్ణయం షెడ్యూల్‌లో చిన్న మార్పే అయినప్పటికీ, టోర్నమెంట్‌పై ఆసక్తిని మరింత పెంచింది. ఇక ఈ మార్పులు జట్ల వ్యూహాలపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయో చూడాలి.

# సూర్యవంశీని ఆపడం సవాల్






**హైదరాబాద్,** ఐపీఎల్ 2026లో అద్భుత ఫామ్‌లో దూసుకుపోతున్న రాజస్థాన్ రాయల్స్‌ను ఎదుర్కొనేందుకు సన్‌రైజర్స్ హైదరాబాద్ సిద్ధమైంది. నేడు హైదరాబాద్ వేదికగా జరగనున్న ఈ కీలక మ్యాచ్‌లో విజయం సాధించాలంటే ప్రత్యర్థి జట్టులో అత్యంత ప్రమాదకర బ్యాటర్‌గా మారిన వైభవ్ సూర్యవంశీని కట్టడి చేయడం అత్యంత కీలకంగా మారింది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఆడిన ప్రతి మ్యాచ్‌లో విజయం సాధించి అగ్రస్థానంలో ఉన్న రాజస్థాన్ జట్టు, ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగుతోంది. రియాన్ పరాగ్ నాయకత్వంలో జట్టు సమష్టిగా రాణిస్తుండగా, సూర్యవంశీ పేలవంగా కాకుండా ధాటిగా ఆడుతూ మ్యాచ్‌ల గమనాన్ని మార్చేస్తున్నాడు. ఇక సన్‌రైజర్స్ హైదరాబాద్ పరిస్థితి మాత్రం అంత సంతృప్తికరంగా లేదు. ముఖ్యంగా బౌలింగ్ విభాగం నిరాశపరుస్తోంది. గత మ్యాచ్‌లలో లక్ష్యాలను కాపాడుకోవడంలో విఫలమవడం జట్టుకు పెద్ద సమస్యగా మారింది. కోల్‌కతా మ్యాచ్ మినహా మిగిలిన ఆటల్లో బౌలర్లు స్థిరత్వం చూపలేకపోయారు. ఈ నేపథ్యంలో నేడు జరగబోయే మ్యాచ్‌లో సూర్యవంశీని తొందరగా ఔట్ చేయకపోతే భారీ స్కోరు ఇవ్వాల్సి వచ్చే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. హైదరాబాద్ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండే అవకాశాలు ఉన్న నేపథ్యంలో మ్యాచ్ హై స్కోరింగ్‌గా మారే సూచనలు కనిపిస్తున్నాయి. సన్‌రైజర్స్ బౌలర్లు కచ్చితమైన ప్రణాళికతో బౌలింగ్ చేయకపోతే రాజస్థాన్ బ్యాటర్లు ఆధిపత్యం చెలాయించే అవకాశముంది. మరోవైపు సన్‌రైజర్స్ బ్యాటింగ్ విభాగం కూడా బాధ్యతగా ఆడాల్సిన అవసరం ఉంది. మొత్తం మీద ఈ మ్యాచ్‌లో సూర్యవంశీ ప్రదర్శనే ఫలితాన్ని నిర్ణయించే కీలక అంశంగా మారనుంది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, Mahabubabad,, TELANGANA-506101.
Published at Jammikunta, **KARIMNAGAR-TELANGANA**. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

# ఘనంగా శ్రీపాద రావు వర్ధంతి వేడుకలు..





**జమ్మికుంట, ఏప్రిల్ 13( మన వార్త (ప్రతినిధి):**మంథని మాజీ శాసనసభ్యులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజి స్పికర్ దుదిల్ల శ్రీ పాద రావు 27వ వర్ధంతి వేడుకలు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు గాంధీ చౌరస్తా లో శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి శాసనసభ స్పీకర్ గా ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని,శ్రీపాద రావు పెదాల పెన్నిధి,వెనుకబడిన వర్గాల సంక్షేమానికి ఆయన చేసిన సేవలు మరువలేనివి కొనియాడారు.ఆయన ఆశయాలను కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకెళ్తుందని, శాసనసభ కేవన్నె తెచ్చి ఎంతోమందికి దిక్సూచిగా ఉన్న మహోన్నత వ్యక్తిఅని అన్నారు.ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని,ఆయన చూపిన బాటలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య, కౌన్సిలర్స్ మాచర్ల రాజు, యాట్ల సునీత -అశోక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూరి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి సలీం, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సజ్జు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎగ్గని శ్రీనివాస్, సలీం పాషా, పాత ప్రసాద్, చిన్నింటి నాగేంద్ర ఆడెపు కిరణ్, చెంచాలశ్రీనివాస్,రాజ్ కుమార్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# సాయి ప్రవంతి ఎంటర్ప్రైజెస్, సివిలైజ్ మార్ట్ ప్రారంభోత్సవం...

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న సింగిరెడ్డి పద్మారెడ్డి...**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, ఏప్రిల్ 13, మనవార్త.**మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని కొర్రెముల డివిజన్లో సాయి ప్రవంతి ఎంటర్ప్రైజెస్, సివిలైజ్ మార్ట్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి పాల్గొని నిర్వాహకులు ఇల్లందుల దత్త సాయి, నల్ల మాస ప్రవీణ్ లకు శుభాకాంక్షలు తెలిపారు. యువకులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా తమకిష్టమైన రంగంలో కృషి చేస్తే తప్పకుండా విజయం సాధిస్తారని, అందుకు దత్త సాయి, ప్రవీణ్ లే నిదర్శనమని, వారు ఉపాధి పొందడమే కాకుండా మరి కొంతమంది యువతకు ఉపాధిని కల్పించడం విశేషమని వారు వ్యాపార రంగంలో దినదిన అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని సింగిరెడ్డి పద్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుర్రాల వెంకటేష్ యాదవ్, పలువురు నేతలు వ్యాపారవేత్తలు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



# సహారా ఇండియా గ్రూప్ కంపెనీలో డబ్బులు డిపాజిట్ చేసిన వారందరికీ ఎలాంటి షరతులు లేకుండా వెంటనే డబ్బులు అందించాలి




**రాజన్న సిరిసిల్ల ఏప్రిల్ 13 (మన వార్త )**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది.జిల్లా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సహారా ఇండియా గ్రూప్ కంపెనీలో డబ్బులు డిపాజిట్ చేసిన వారందరికీ ప్రభుత్వం వెంటనే ఎలాంటి షరతులు లేకుండా డబ్బులు అందించాలని సోమవారం ,జిల్లా కేంద్రంలో సహారా బాధితులతో,ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సిపిఎం పార్టీ కమిటీ సభ్యుడు గురజాల శ్రీధర్ మాట్లాడుతూ సహారా ఇండియా గ్రూప్ కంపెనీలో అవసరాలకు ఉపయోగపడతాయని, అధిక వడ్డీ వస్తుందని ఈ ప్రాంత ప్రజలు వివిధ పద్ధతులలో పొదుపు చేసుకోవడం జరిగింది. కానీ 2023 నవంబర్ నెలలో సహారా గ్రూప్ అధినేత సు బ్రత రాయ్ మరణించిన తర్వాత కంపెనీ మూతపడడంతో డబ్బులు డిపాజిట్ చేసిన గడువు ముగిసిన తర్వాత కూడా డిపాజిటర్లకు డబ్బులు చెల్లించకపోవడంతో కోర్టులో కేసు వేయగా సుప్రీంకోర్టు 2023 మార్చి 29 తేదీన ఈ కంపెనీని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని అట్టి కంపెనీ యొక్క ఆస్తులను జప్తు చేసి ఒక సంస్థ ద్వారా డబ్బులు జమ చేసిన వారందరికీ ఒక సంవత్సరంలోపు చెల్లించాలని ఆదేశించడం జరిగింది. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం బాధితుల డిపాజిట్ చేసిన డబ్బులు ఇవ్వకుండా అనేక నిబంధనలు, షరతులు పెడుతూ బాధితులను ఇబ్బంది గురిచేస్తుంది. డబ్బులు డిపాజిట్ చేసిన వారందరూ సహారా ఆఫీసులో చుట్టూ తిరిగి విసిగి వేసారి పోయారని, ఇప్పటికైనా ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా డబ్బులు డిపాజిట్ చేసిన వారందరికీ వెంటనే అందించాలని 13,వ తేదీ, అనగా ఈ రోజు సోమవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టి, సహారా బాధితులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి ముసం రమేష్, కార్యదర్శి వర్గ సభ్యులు కోడం రమణ, జవాజి విమల, కమిటీ సభ్యులు గురి జాల శ్రీధర్, సూరం పద్మ, అన్నల్ దాస్ గణేష్, గుండు రమేష్, సబ్బాని చంద్రకాంత్, మరియు సహారా బాధితులు పాల్గొన్నారు.

# ఇండ్ల గణన పారదర్శకంగా నిర్వహించాలి



**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 13 (మన వార్త )**జనగణన 2027లో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణన (హౌస్ లిస్టింగ్) ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని జనగణన రాష్ట్ర సంచాలకులు భారతి హోళికేరి సూచించారు.సోమవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సెన్సస్ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇండ్ల గణన ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఇండ్ల జాబితా బ్లాకుల రూపకల్పనను ఖచ్చితంగా నిర్వహించాలని సూచించారు. అలాగే ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం చేసి, మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలను సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టి, ప్రక్రియను సాఫీగా అమలు చేయాలని తెలిపారు. ఈ నెల 26 వ తేదీ నుంచి వచ్చే నెల మే 10వ తేదీ వరకు స్వీయ గణన (Self Enumeration) నిర్వహించాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది జిల్లాలోని ప్రజాప్రతినిధులు స్వీయ గణన చేసుకునేలా చూడాలని పేర్కొన్నారు.సర్పంచులు, కౌన్సిలర్లు, వార్డు మెంబర్ లు, ఇతర ప్రభుత్వ/ ప్రైవేట్ ఉద్యోగులు వారి మొబైల్ ఫోన్ల ద్వారా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, జనగణన కార్యక్రమంలో భాగంగా చేపట్టనున్న ఇండ్ల గణనను నిబంధనల మేరకు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. ఎలాంటి లోపాలకు తావు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, కలెక్టరేట్ ఏవో రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ని సద్వినియోగం చేసుకోవాలి..



**-తహసీల్దార్ వెంకట్ రెడ్డి...**

**జమ్మికుంట, ఏప్రిల్ 13( మన వార్త (ప్రతినిధి):**తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తహశీల్దార్ , ఎంపీడీఓ, మునిసిపల్ కమీషనర్ తోపాటు మండల అధికారులు పాల్గొన్నారు. ప్రజావాణి కి నాలుగు దరఖాస్తులు వచ్చినట్లు తహసిల్దార్ వెంకట్ రెడ్డి తెలిపారు. అవి భూమి సమస్యలకు సంబంధించిన నాలుగు దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఈ నెల 16 న మండల, మున్సిపల్ స్థాయిలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సభల నిర్వహణ : జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ -13 (మన వార్త )**ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 16 వ తేదీన అన్ని మండల, మున్సిపల్ స్థాయిలో సభలు నిర్వహించడం జరుగుతుందని, సభలను విజయవంతం చేసేందుకు అధికారులు అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సభల నిర్వహణ, చేయాల్సిన ఏర్పాట్లపై సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి మండల ప్రత్యేకాధికారులతో కలిసి అన్ని మండలాల ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ప్రజా ప్రభుత్వం సాధించిన ప్రగతిని ప్రజలకు అర్థమయ్యే రీతిలో సభల ద్వారా వివరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. మండల స్థాయి అధికారులు అందరూ సభలో ఖచ్చితంగా పాల్గొనాలని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొనేలా ఆహ్వానం పంపించాలని ఆదేశించారు.కార్యక్రమాన్ని రాష్ట్ర గీతంతో ప్రారంభించి, ప్రజాపాలనలో భాగంగా వివిధ శాఖల ద్వారా సాధించిన ప్రగతిని ప్రజలకు సులభమైన భాషలో వివరించాలని తెలిపారు. ప్రతి మండలం, మున్సిపాలిటీల్లో పెద్ద సంఖ్యలో ప్రజలను సమీకరించాలని, అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల నుంచి ప్రజలు పాల్గొనేలా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులు సభలో పాల్గొనేలా ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు.మండల స్థాయి కార్యక్రమం కావడంతో ముందుగానే సభ ప్రాంగణాన్ని గుర్తించి, టెంట్, కుర్చీలు, స్టేజ్, ఫ్లెక్సీలు, త్రాగునీరు, పారిశుద్ధ్య ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని కలెక్టర్ సూచించారు. ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.మండల వారీగా వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల సంఖ్య, సాధించిన ప్రగతిపై వివరాలను సిద్ధం చేసి సభలో చదవాలని తెలిపారు. గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, ఉద్యానవనం తదితర శాఖల ద్వారా స్టాల్స్ ఏర్పాటు చేసి, ముఖ్యంగా ఆయిల్ పామ్ పై ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేయాలని సూచించారు.షెడ్యూల్ను ఖచ్చితంగా పాటిస్తూ ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, మండల ప్రత్యేక అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో సమావేశంలో మండల ప్రత్యేక అధికారులు, డీఆర్డీఓ గీత, జెడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్నుద్దీన్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి హనుమంతు, ఉపాధి కల్పన అధికారి రాఘవేందర్, ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, మైనింగ్ శాఖ అధికారి క్రాంతి కుమార్, ఆయా మండలాలు, మున్సిపాలిటీల నుంచి ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్...**

**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ -13 (మన వార్త )**రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, ఆసుపత్రి అభివృద్ధి కోసం చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి సమీక్షించి పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. గత మూడు నెలల్లో ఔట్ పేషెంట్ లు 60,579 మంది, ఇన్ పేషెంట్ 3,939 మంది నమోదు అయ్యారని వైద్యులు తెలిపారు. జనవరి నుంచి మేజర్ ఆపరేషన్లు 365, మైనర్ ఆపరేషన్లు 993 చేశామని వెల్లడించారు. స్త్రీ ప్రసూతి విభాగం లో సిజేరియన్ల సంఖ్య 416, సాధారణ ప్రసవాల సంఖ్య 111 అయ్యాయని తెలిపారు. ఆసుపత్రిలో నెలకు సగటున 3,700 ఎక్స్ రేలు, 2,200 కి పైగా యూ ఎస్ జీ స్కానింగ్ లు చేశామని వివరించారు. మూడు నెలల్లో కలిపి మొత్తం 1,844 స్కాన్లు తీశామని తెలిపారు. ఆరోగ్య శ్రీ లో భాగంగా జనవరి నుంచి మార్చి వరకు మొత్తం 1,012 ఓపీ కేసులు, 838 ఇన్ పేషెంట్ కేసులు నమోదయ్యాయని, జనవరి నుంచి మార్చి వరకు 59 కుటుంబ నియంత్రణ కేసులు చేశామని వెల్లడించారు.సమావేశంలో సిరిసిల్ల మున్సిపల్ ఛైర్ పర్సన్ జిందం కళ, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి, ఆర్ ఎం ఓ డాక్టర్ సంతోష్ కుమార్, జిల్లా వైద్యాధికారి రజిత తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు



**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 13 (మన వార్త )**రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రోడ్డు సేఫ్టీ కమిటీ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ఆర్ అండ్ బీ, నేషనల్ హైవేస్, పీఆర్, పోలీస్, ట్రాన్స్ పోర్ట్, వైద్య, ఎక్సైజు, విద్య, ఆర్టీసీ తదితర శాఖల అధికారులతో రోడ్డు సేఫ్టీ కమిటీ ఛైర్ పర్సన్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా గతనెలలో నిర్వహించిన రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం సందర్భంగా చర్చించిన అంశాలపై సమీక్ష చేశారు. రవాణా, ఆర్ అండ్ బీ, నేషనల్ హైవేస్, పోలీస్ శాఖ సంయుక్తంగా చేసిన సర్వే వివరాలపై ఆరా తీశారు. రవాణా శాఖ రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు.జిల్లాలో ఇప్పటి దాకా జిల్లాలో ఎన్ని బ్లాక్ స్పాట్స్ గుర్తించారు? ఎన్ని పూర్తి చేశారో ఆరా తీశారు. జిల్లాలో మొత్తం 21 బ్లాక్ స్పాట్స్ ఉన్నాయని, 13 పనులు పూర్తి అయ్యాయని, మిగతా పనులు చేసేందుకు పురోగతికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఆర్ అండ్ బీ అధికారులు తెలిపారు. వేములవాడ నుంచి కరీంనగర్ రోడ్డులో అవసరమైన సైన్ బోర్డ్ పెట్టాలని, రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిద్దిపేట సిరిసిల్ల రోడ్డులో రోడ్డు పైకి వచ్చిన చెట్ల కొమ్మలను తొలగించాలని, సిరిసిల్లలో వీధి దీపాలకు మరమ్మత్తు చేయించాలని ఆదేశించారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో అరైవ్.. అలైవ్ లో భాగంగా ఈ నెల 15 వ స్కూల్ విద్యార్థులకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని పాఠశాలల ముందు సైన్ బోర్డ్ పెట్టాలని, రోడ్ క్రాసింగ్, సైకిల్ సేఫ్టీ డ్రైవింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. రోడ్డు భద్రత, హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ ఇతర అంశాలపై విద్యార్థులతో వారి తల్లితండ్రులకు లేఖ రాయించాలని తెలిపారు. సమావేశంలో నేషనల్ హైవే ఈఈ సురేష్, ఆర్ అండ్ బీ డీఈ శాంతయ్య, డీటీఓ లక్ష్మణ్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్నుద్దీన్, జీజీ హెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, వేములవాడ ఆర్టీసీ డీఎం శ్రీనివాస్, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దు

**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 13 (మన వార్త )**ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 270 దరఖాస్తుల రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా ప్రణాళిక అధికారి, సీ,డీ,ఈ సెక్షన్, తహసీల్ ఆఫీస్ రుద్రంగి, తహసీల్ ఆఫీస్ సిరిసిల్ల, అటవీ శాఖ, జిల్లా ఎక్సైజ్ అధికారి, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర ఆలయ ఈఓ, ఆర్ అండ్ బీ, జీజీహెచ్ సిరిసిల్ల, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి, జిల్లా పశు సంవర్ధక అధికారి, జిల్లా మైనింగ్ అధికారి, సబ్ రిజిస్ట్రార్ సిరిసిల్ల, డీపీఆర్ఓ, జిల్లా వ్యవసాయ అధికారి, సహకార అధికారికి ఒకటి చొప్పున, జిల్లా పౌర సరఫరాల అధికారి, నీటి పారుదల శాఖ, జిల్లా వైద్యాధికారి, తహసీల్ ఆఫీస్ చందుర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు 2 చొప్పున, జిల్లా విద్యాధికారి, తహసీల్ ఆఫీస్ వేములవాడ, బోయినపల్లికి 3 చొప్పున, ఉపాధి కల్పన అధికారి, తహసీల్ ఆఫీస్ గంభీరావుపేట, ఆర్డీఓ వేములవాడకు 4 చొప్పున, విద్యుత్ శాఖ, ఎస్పీ కార్యాలయం, తహసీల్ ఆఫీస్ ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్ కు 5 చొప్పున, జిల్లా సంక్షేమ అధికారి, తహసీల్ ఆఫీస్ వేములవాడ రూరల్, కోనరావుపేట, ఆర్డీఓ సిరిసిల్లకు 6 చొప్పున, తహసీల్ ఆఫీస్ తంగళ్ళపల్లి, ఇల్లంతకుంటకు -7 చొప్పున, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు 8, జిల్లా పంచాయతీ అధికారికి 13, గృహ నిర్మాణ శాఖకు 68, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి 73 వచ్చాయి.ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత సురక్షితమైన ప్రయాణం ప్రతి ఒక్కరి బాధ్యత: డిఎస్పీ నాగేంద్రచారి....



**రాజన్న సిరిసిల్ల ఏప్రిల్ 13 (మన వార్త )**తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సిరిసిల్ల పట్టణ పరిధిలో పలు వార్డులలో ఈరోజు రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం చేపట్టి రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ప్రజలకు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను వివరించి, వాటిని కచ్చితంగా పాటించాలని, సురక్షిత ప్రయాణానికి సంబంధించిన ప్రతిజ్ఞను చేయించారు. ఈసందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. రోడ్డు భద్రత, సురక్షితమైన ప్రయాణం ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించినప్పుడే రోడ్డు ప్రమాదాలను సమర్థవంతంగా నియంత్రించగలమన్నారు. రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, హెల్మెట్, సీటుబెల్ట్ వాడకంలో అలసత్వం వంటి కారణాలే ప్రమాదాలకు ప్రధాన కారణాలన్నారు. ఈపరిస్థితిని మార్చేందుకు అవగాహన అత్యంత అవసరమని భావించి 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని రూపొందించారని చెప్పారు. ద్విచక్ర వాహనాలు డ్రైవింగ్ చేసే వారితో పాటు వెనుక కూర్చునే వారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, వాహనం నడిపే సమయంలో సిట్ బెల్ట్ తప్పని సరిగా పెట్టుకోవాలన్నారు. రక్షణాత్మక డ్రైవింగ్ దృష్టి పెట్టాలని, అప్రమత్తంగా, సురక్షితంగా ఉండటం చాల కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, శ్రీకాంత్ సిబ్బంది వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం...

**-గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 33 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే...**

**రాజన్న సిరిసిల్ల ఏప్రిల్ 13 (మన వార్త )**ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా



బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 33 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు

## అనుపురంలో 'అరైవ్ అలైవ్' సదస్సు: రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత





**వేములవాడ ఏప్రిల్ 13 (మన వార్త )**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామంలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా నిర్వహించిన 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ సీఐ వీర ప్రసాద్ హాజరై వాహనదారులు పాటించాల్సిన భద్రతా నియమాలపై దిశానిర్దేశం చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ఐఎస్ఐ మార్కు ఉన్న హెల్మెట్ ధరించాలని, కేవలం జరిమానాల కోసం కాకుండా ప్రాణ రక్షణ కోసం దీనిని వాడాలని ఈ సందర్భంగా చర్చించారు. అతివేగం మృత్యుపాశమని, మలుపుల వద్ద మరియు పాఠశాలలు ఉన్న ప్రాంతాల్లో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.ఎఈ సదస్సులో ట్రాఫిక్ సీఐ మోడం సురేష్, ట్రాఫిక్ ఎస్ఐ. సముద్రాల రాజు పాల్గొని ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రోడ్డు గుర్తులపై అవగాహన కల్పించారు. స్థానిక సర్పంచ్ శేర్ల రాజేశ్వరి మల్లేశం ట్రాఫిక్ నిబంధనల ఆవశ్యకతను వివరిస్తూ గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అధ్యక్షతన 'గ్రామ రక్షణ కమిటీ'ని ఏర్పాటు చేశారు. అనంతరం హాజరైన గ్రామస్తులందరితో ట్రాఫిక్ నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఎఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వనపట్ల ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుర్రం విద్యాసాగర్, వార్డు సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో యువత, గ్రామస్తులు పాల్గొన్నారు. 'అరైవ్ అలైవ్' అంటే ప్రాణాలతో సురక్షితంగా గమ్యం చేరడమని, ప్రతి పౌరుడు రోడ్డు భద్రతను ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించాలని ఈ సదస్సు వేదికగా పిలుపునిచ్చారు.

## సురక్షిత జీవితం కోసం ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి..



**ఇల్లందకుంట,ఏప్రిల్ 13( మన వార్త (ప్రతినిధి):**ఇల్లందకుంట లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన పెంపొందించేందుకు అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించేలా ప్రజలను చైతన్యపరచడం మరియు ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకునేలా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, గ్రామాల లోని కమిటీ సభ్యుల అద్వర్యంలో అవగాహనా కార్యక్రమం ను ఏర్పాటు చేసి వాహనదారులకు సూచనలు చేశారు. మోటార్ సైకిల్ నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి, మద్యం సేవించి వాహనం నడపరాదు. అతి వేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని గుర్తు చేశారు. ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రహదారి నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపరాదని హెచ్చరించారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు అరైవ్ అలైవ్ భద్రతా అనే సందేశాన్ని అందిస్తూ, కుటుంబ సభ్యుల కోసం, మన సురక్షిత జీవితం కోసం ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్...



**ఎల్లారెడ్డిపేట,ఏప్రిల్ 13 :(మన వార్తా (ప్రతినిధి)** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబికులను జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ పరామర్శించి తన కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కల్పించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతి చెందిన కుటుంబాలకు అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి,మైనార్టీ సెల్ అధ్యక్షులు సాహెబ్, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు దత్తాత్రేగౌడ్, గోగూరి శ్రీనివాసరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాతూరి భూపాల్ రెడ్డి, ఎస్.కె గౌస్. కల్లూరు బాపురెడ్డి, రోడ్డ రామచంద్రం, అందే బాబయ్య, చిన్ని బాబు, ముద్ర కొల్లా సాయి ప్రేమ్, ఇలియాస్, బాబా షేక్ నవాబ్, మెండ శ్రీనివాస్, గుర్రాల రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్తంగా రోడ్డెక్కిన సహార బాధితులు

- ప్రభుత్వ కార్యాలయాల ముట్టడి...
- సహార భారీ స్కాంపై నోరు మెదపని కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు...
- సహార బాధితులకు అండగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ...
- దోచుకున్న సొమ్మును తిరిగి సహార భాధితులకు చెల్లించాలి...
- టి ఆర్ పి పార్టీ ఉపాధ్యక్షులు సంబేటి సుమన్...
- ఆత్మహత్యలకు పాల్పడుతున్న సహారా బాధితులు...
- డబ్బులు రాకుంటే చావే శరణ్యమన్న సహారా బాధితులు...



**నిజామాబాద్, ఏప్రిల్ 13 (మన వార్త )** నిజామాబాద్ జిల్లాలోని వివిధ మండలాలకు సంబందించిన సహార




నిజామాబాద్ లో ...

భాధితులు, సహార ఏజెంట్లు సహారా ఇండియా సంస్థలో జమ చేసిన మొత్తం డబ్బులను ఇప్పించవలసిందిగా నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కు భాధిత కుటుంబాలు ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం ఇవ్వడంజరిగింది. సహార భాధితులను ఉద్దేశించి తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సంబేటి సుమన్ మాట్లాడుతూ పేద ప్రజలు, రైతులు ఎన్నో సంవత్సరాలుగా రూపాయి రూపాయి కూడా బెట్టి సహార ఇండియా సంస్థలో జమచేస్తే అటు ఏజెంట్లను ఇటు సహార ఇండియా ఖాతాదారులను సహార ఇండియా సంస్థ నిండా ముంచిదని అన్నారు. దొరల సొమ్ము దొంగల పాలైనట్లు, పేదల సొమ్ము సహార ఇండియా సంస్థ అధిక లాభాల పేరుతో దోచుకుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి దొంగ సంస్థలకు అనుమతులు ఇచ్చి పేదల గొంతుకోయ్యద్దని అన్నారు. సహార ఇండియా సంస్థ ఖాతా దారులు జమ చేసిన ఒక్కో రూపాయి పిల్లల చదువులకోసం, పెళ్లిళ్ల కోసం, గృహ నిర్మాణాల కోసం, చిన్న చితక వ్యాపారాల కోసం, కుటుంబం ఆర్థికంగా ఎదగడాని కోసం చెమటోడ్చి సంపాదించిన సొమ్మును సహార ఇండియా సంస్థలో జమచేస్తే పేదల సొమ్మును పేదలకు చెల్లించకుండా కాలయాపన చేస్తూ ఖాతా దారులు సహార ఇండియా ఏజెంట్లు ఉరివేసుకునే దుస్థితి తీసుకువచ్చింది అన్నారు. ఆడబిడ్డ డెలివరీ కోసం అందుతాయని ఆశతో ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు సమయానికి డబ్బులు అందక




రాజన్న సిరిసిల్ల జిల్లా లో...

పుట్టబోయే బిడ్డ పురిటిలోనే చచ్చే స్థితికి వచ్చిందని అన్నారు. పెళ్లిళ్ల కోసం దాచుకున్న డబ్బులు పెళ్ళికి అందక పోవడంతో గ్రామంలో పరువు పోగుట్టుకుని ఎన్నో కుటుంబాలు ఊరివేసుకునే పరిస్థితి నెలకొన్నది అయినా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో చలనం లేకపోవడం షోచ నీయమని అన్నారు. సహార భాధితులు ఒక్కో చోట ఒక్కో విషాద గాదలు. కోట్లల్లో డబ్బులను జమ చేసిన రోడ్డున పడ్డారని అన్నారు. సహార ఇండియా మోసానికి చావే శరణ్యమని అనుకున్న భాధిత కుటుంబాలకు సహార ఇండియా సంస్థ నుండి డబ్బులు వచ్చేవరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ అండగా ఉంటుందని అన్నారు. సహార ఇండియా సంస్థ ఏజెంట్లను నియమించి పేద కుటుంబాల వద్ద కోట్ల రూపాయలను వసూలు చేయించి ఏజెంట్ల జీవితాలను నట్టేట ముంచిందని అన్నారు. ఇల్లు కట్టుకోవడానికి సహార ఇండియా సంస్థలో దాచుకున్న డబ్బు సమయానికి సహార చెల్లించకపోవడంతో ఇల్లు కట్టుకోవాలన్నా కల కలగానే మిగిలిపోయిందని అన్నారు. అనంతరం సహార ఏజెంట్ వి



కరీంనగర్ జిల్లా లో...

బాలయ్య మాట్లాడుతూ...గత 15 సంవత్సరాల క్రితం సహార ఇండియా ఏజెంట్ల ద్వారా పొదుపు చేసిన పొదుపు డబ్బులు కాలపరిమితి పూర్తయి ఏడు సంవత్సరాలు గడిచిన ఈనాటికీ ఇవ్వకపోవడంతో ఖాతాదారులు సహార ఇండియా ఏజెంట్ల ఇండ్లపై దాడులకు దిగడంతో ఖాతాదారుల కుటుంబాలే కాక ఏజెంట్ల కుటుంబాలు రోడ్డున పడి చిన్నా భిన్నం అయ్యాయని అన్నారు. పరువు పోయిందని మనస్థాపంతో కొందరు ఏజెంట్లు ఆత్మహత్యలకు పాల్పడుతుంటే, సహార ఖాతాదారులు సహార ఇండియా సంస్థలో జమ చేసిన డబ్బులు తిరిగి రావడంలేదని జీవోత్సవంల బ్రతుకుతున్నారని అన్నారు. సుప్రీంకోర్టులో 2012 నుంచి కేసు ఉండడం వల్ల కేసు పేరున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహారా ఇండియా సంస్థ కాలయాపన చేయడం వలన డబ్బులు వస్తాయా?రావా?అనే సంఘ్దిగ్ధంలో మునిగిపోయారని అన్నారు. గత ఏడు సంవత్సరాల ఉద్యమ ఫలితంగా కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి సెంట్రల్ రిజిస్టర్ కో ఆపరేటివ్ సొసైటీ( జ=జూ) ఆన్లైన్ పోర్టల్ ద్వారా 2023 మార్చి నాటికి బాండ్ కాలపరిమితి పూర్తయినవని అన్నారు. ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకుంటే 45 రోజుల్లో డబ్బులు చెల్లిస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా ముఖంగా 2023 జూలై నెలలో ప్రకటిస్తే దాదాపు నాలుగు కోట్ల మంది ఆన్లైన్లో అప్లై చేసుకుంటే కేవలం 40 లక్షల మందికి 9000 వెయ్యిల కోట్లు మాత్రమే పోర్టల్ ద్వారా చెల్లించారని అన్నారు. పేదలు కడుపు చంపుకుని సంపాదించిన సొమ్మును సహార దగా చేసిందని అన్నారు. సహార ఇండియా సంస్థలో దేశంలోనే ఖాతాదారులు 13కోట్ల మంది డబ్బులు, మూడు లక్షల కోట్లకు పైగా డబ్బులు రావాల్సి ఉండగా కేవలం 9000 వెయ్యిల కోట్ల డబ్బులు మాత్రమే ఆన్లైన్ ద్వారా చెల్లించారని అన్నారు. సుప్రీంకోర్టు, కేంద్ర ప్రభుత్వం కాలయాపనం చేయడం వలన ఇప్పటికీ వేలాదిమంది ఖాతాదారులు ఏజెంట్లు చనిపోయారని అన్నారు. ఎంతోమంది



జగిత్యాల జిల్లా లో...

అనారోగ్యాలకు గురైనారని అన్నారు. కేంద్ర హోం శాఖ మంత్రి 2023 జూలైలో మాట్లాడుతూ నాలుగు సొసైటీల డబ్బులు చెల్లిస్తామని పత్రిక ముఖంగా ప్రకటించి కేవలం క్రెడిట్ కోపరేటివ్ ఒక సొసైటీ సంబంధించిన స్కీం డబ్బులే ఇస్తున్నారని అన్నారు. పొదుపు చేసుకున్న డబ్బులు వస్తాయో లేదో అని మొగులుకు మొఖం పెట్టి ఖాతాదారులు ఎదురుచూస్తున్నారని అన్నారు. 2023 మార్చి 31 కాలం పూర్తయిన బాండ్స్ కి డబ్బులు ఇస్తామని కేంద్ర ప్రభుత్వం కట్ ఆఫ్ డేట్ ను ప్రకటించడం వల్ల తర్వాత డేట్ అయిన వారికి డబ్బులు రానందున ఎన్నో ఇబ్బందులకు గురైతున్నారని అన్నారు. 2023 మార్చి 31 కటప్ డేట్ ను ఎత్తివేసి కాలం పూర్తయిన బాండ్స్ పూర్తి డబ్బులు సి ఆర్ సి ఎస్ పోర్టల్ ద్వారా కేంద్ర ప్రభుత్వం చెల్లించి ఖాతాదారులను ఆదుకోవాలని మీ ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుచున్నామని అన్నారు. డబ్బులు రాని ఎడల ఖాదారులు, సహార ఏజెంట్లు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని చివరకు చావే శరణ్యమని విలపిస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదల సొమ్మును ఇప్పించి సహార భాధితులను ఆదుకోవాలని అన్నారు.

# చిన్న సిలిండర్లకు పెరిగిన సరఫరా

**న్యూఢిల్లీ,** దేశంలో గ్యాస్ కొరత పరిస్థితుల మధ్య కేంద్ర ప్రభుత్వం ఐదు కిలోల సిలిండర్ల సరఫరాను మరింతగా పెంచాలని కీలక నిర్ణయం తీసుకుంది. విదేశీ పరిస్థితుల ప్రభావంతో గ్యాస్, ఇంధన సరఫరాల్లో అంతరాయం ఏర్పడుతున్న నేపథ్యంలో వినియోగదారులకు ఇబ్బందులు తలెత్తకుండా ఈ చర్యలు చేపడుతోంది. ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఆయిల్ సంస్థలు ఇప్పటికే చిన్న సిలిండర్లను మార్కెట్లోకి తీసుకురాగా, వీటికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. దీంతో సరఫరాను విస్తరించి మరింత మందికి అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. మార్చి చివరి వారంలో ప్రారంభమైన ఈ చిన్న సిలిండర్ల విక్రయాలు వేగంగా పెరుగుతున్నాయి. ఇప్పటివరకు లక్షల సంఖ్యలో అమ్మకాలు జరగగా, రోజుకు భారీగా డిమాండ్ నమోదవుతోంది. ప్రత్యేకంగా వలస కార్మికులు, విద్యార్థులు, చిన్న కుటుంబాలు ఈ సిలిండర్లను ఎక్కువగా వినియోగిస్తున్నాయి. ఈ సిలిండర్లను కొనుగోలు చేయడానికి పెద్దగా పత్రాలు అవసరం లేకపోవడం కూడా వినియోగదారులకు సౌకర్యంగా మారింది. గ్యాస్ ఏజెన్సీలు, పెట్రోల్ బంకులు, కిరాణా దుకాణాల్లో సులభంగా లభించడం వల్ల ప్రజలు వీటిని ఎంచుకుంటున్నారు. ఇదే సమయంలో పైప్ గ్యాస్ వినియోగాన్ని కూడా కేంద్రం ప్రోత్సహిస్తోంది. ఇటీవల లక్షల సంఖ్యలో కొత్త కనెక్షన్లు మంజూరు చేయడం జరిగింది. అయితే వాణిజ్య అవసరాల కోసం ఉపయోగించే పెద్ద సిలిండర్ల కొరత ఇంకా కొనసాగుతుండటంతో హోటళ్లు, రెస్టారెంట్లు ఇబ్బందులు పడుతున్నాయి.